# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




**పవిత్రత లోపించిన ఆలోచన, అపవిత్రమైన కార్యంతో సమానమైనదే. కోరికల్ని అదుపు చేస్తే ఉన్నతమైన లక్ష్యాలను చేరుకోవచ్చు. లైంగిక శక్తిని ఆధ్యాత్మిక మార్గంలోకి మరల్చండి.**

**- స్వామి వివేకానంద**


సంపుటి :01 సంచిక: 46 శుక్రవారం 31 మార్చి 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# రేపటి నుంచి ఐటీ కొత్త రూల్స్..

**ముంబై** :




కొత్త ఆర్థిక సంవత్సరం 2023-24 నుంచి ఆదాయపు పన్నుకు సంబంధించిన అనేక రూల్స్ మారబోతున్నాయి. కొత్త పన్ను విధానంలో పన్ను పరిమితి పెంపు, డెట్ మ్యూచువల్ ఫండ్‌లపై ఒఅఉ టాక్స్ పన్ను ప్రయోజనం రద్దు వంటి అనేక ప్రధాన మార్పులు ఏప్రిల్ 1, 2023 నుంచి అమల్లోకి వస్తాయి.ఏప్రిల్ 1 నుంచి, కొత్త పన్ను విధానం డిఫాల్ట్ పన్ను విధానంగా వెబ్‌సైట్‌లో కనిపిస్తుంది. అయితే, పన్ను చెల్లింపుదార్లు పాత విధానాన్ని కూడా ఎంచుకోవచ్చు.

**రూ. 7 లక్షల పన్ను పరిమితి**

కొత్త పన్ను విధానం ప్రకారం రూ. 7 లక్షల వరకు ఉన్న ఆదాయంపై పన్ను మినహాయింపు పొందవచ్చు, ఈ నిబంధన ఏప్రిల్ 1 నుంచి వర్తిస్తుంది. మీరు పాత పద్దతిలో పన్ను చెల్లించే ఆప్షన్ ఎంచుకుంటే, గతంలోలాగే ఆదాయ పన్ను చట్టంలోని వివిధ సెక్షన్ల కింద మినహాయింపులు పొందవచ్చు.

**ప్రామాణిక తగ్గింపు**

స్టాండర్డ్ డిడక్షన్‌లో ఎలాంటి మార్పు లేదు. పాత పన్ను విధానంలో రూ. 50,000 స్టాండర్డ్ డిడక్షన్‌గా ఉంచారు. అయితే, పింఛనుదార్ల విషయంలో

(మిగతా 2లో)




# తగ్గనున్న మందుల రేట్లు

**ప్రజాతపన ,న్యూఢిల్లీ:**

ఇకపై అన్ని అరుదైన వ్యాధుల చికిత్సల కోసం దిగుమతి చేసుకునే మందులు, ప్రత్యేక వైద్య ప్రయోజనాల కోసం వినియోగించే ఆహారం పై కస్టమ్స్ సుంకం పూర్తిగా మినహాయించనుంది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. అరుదైన వ్యాధుల చికిత్సలో ఉపయోగించే మందులు, ఔషధాల కోసం కస్టమ్స్ సుంకం ఉపశమనం కోరుతూ ప్రభుత్వానికి విజ్ఞాపనలు వచ్చిన నేపథ్యంలో కస్టమ్స్ సుంకం నుంచి పూర్తి మినహాయింపు ఇస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.అరుదైన వ్యాధుల కోసం జాతీయ పాలసీ 2021 కింద జాబితా చేయబడిన వ్యాధుల చికిత్స కోసం.. వ్యక్తిగత ఉపయోగం కోసం దిగుమతి చేసుకున్న అన్ని మందులు.. ప్రత్యేక వైద్య ప్రయోజనాల కోసం ఉపయోగించే ఆహారంపై ప్రాథమిక కస్టమ్స్ సుంకం నుంచి పూర్తి మినహాయింపును కేంద్ర ప్రభుత్వం

(మిగతా 2లో)

# వైభవంగా భద్రాచల సీతారాముల కళ్యాణం

**భద్రాద్రి**

భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి కల్యాణోత్సవం వైభవోపేతంగా సాగింది.. వేదమంత్రోచ్ఛారణలతో వధూవరులైన సీతారాములను ఊరేగింపుగా మిథిలా స్టేడియం వద్దకు తీసుకొచ్చారు. అభిజిత్ లగ్నంలో సీతమ్మ మెడలో శ్రీరాముడు మాంగళ్యధారణ చేశారు సీతారాముడి కల్యాణాన్ని వీక్షించడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి స్వామివారికి

(మిగతా 2లో)



# శ్రీరామ నవమి రోజున పెను ప్రమాదం



**ఇండోర్ :**

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో శ్రీరామ నవమి రోజున పెను ప్రమాదం జరిగింది. ఇక్కడి స్నేహ నగర్ సమీపంలోని పటేల్ నగర్‌లోని శ్రీ బేలేశ్వర్ మహాదేవ్ జులేలాల్ ఆలయం వద్ద మెట్ల బావి పైకప్పు కూలడంతో 25 మందికి పైగా మెట్ల బావిలో పడిపోయారు. మెట్టుబావిలో పడిన వారిని రక్షించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

(మిగతా 2లో)



# కరోనా తర్వాత ఆకస్మిక హార్ట్ ఎటాక్ లు

### అధ్యయనం చేస్తున్న ఐసీఎంఆర్

**న్యూఢిల్లీ**

మనం గత రెండేళ్లుగా ఆకస్మిక హార్ట్ ఎటాక్ కేసుల గురించి ఎక్కువగా వింటున్నాం. ఫలానా సెలబ్రిటీ గుండె పోటుతో మరణించినట్టు, డ్యాన్స్ చేస్తుంటే కింద పడిపోయి మరణించినట్టు చాలా వార్తలే వెలుగులోకి వచ్చాయి. 18 ఏళ్ల కుర్రాళ్లు సైతం మరణించిన ఘటనలు ఉన్నాయి. అప్పటి వరకు ఆరోగ్యంగా ఉన్న దిలీప్ రాజ్ కుమార్, మేకపాటి గౌతంరెడ్డి వంటి పలువురు సెలబ్రిటీలు సైతం అదే మాదిరి మరణించారు. దీనిపై రకరకాల అభిప్రాయాలు నెలకొన్నాయి. కరోనా సమయంలో గుండె వ్యవస్థపై పడిన ప్రభావంతో ఈ మరణాలు చోటు చేసుకుంటున్నాయని కొందరు అంటుంటే కరోనా నివారణకు ఇచ్చిన వ్యాక్సిన్ల కారణంగా మార్పులు జరిగి వస్తున్నవిగా కొందరు భావిస్తున్నారు.ఈ తరుణంలో

(మిగతా 2లో)

# రుణాలపై కేంద్రం ఆంక్షలు సరికాదు



**న్యూఢిల్లీ**

ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి గురువారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో భేటీ అయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశం ముగిసిన తర్వాత సీఎం తన ఢిల్లీ పర్యటనను ముగించుకుని విజయవాడకు బయల్దేరారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి రాష్ట్రానికి ఇవ్వాల్సిన బకాయిలు సుమారు రూ.2,500 కోట్లు ఉన్నాయని, వెంటనే ఈ డబ్బు మంజూరుచేయాలని సీఎం జగన్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను కోరారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం తప్పులేకున్నా... రుణాలపై కేంద్రం ఆంక్షలు విధించడం సరికాదని సీఎం వివరించారు. నిబంధనలు ప్రకారం ఇచ్చిన రుణ పరిమితిని కూడా తగ్గించారని, 2021-22లో రూ.42,472 కోట్ల రుణపరిమితి కల్పించి, తదుపరి కాలంలో రూ.17,923 కోట్లకు కుదించిన విషయాన్ని ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళ్లారు సీఎం. ఈ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ డిస్కంల నుంచి ఏపీ జెన్‌కోకు, 2014 జూన్ నుంచి 2017 జూన్ వరకూ సరఫరాచేసిన విద్యుత్తుకు సంబంధించి రూ.7,058 కోట్లు రావాల్సి ఉందని, ఈ డబ్బును వెంటనే ఇప్పించాల్సిందిగా కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్రానికి రీసోర్స్ గ్యాప్ ఫండింగ్ కింద రూ.36,625 కోట్లు పెండింగులో ఉన్నాయని, వాటిని విడుదల చేసేలా చూడాలని సీఎం జగన్ ఆర్థిక మంత్రిని కోరారు. పోలవరం ప్రాజెక్టును వేగవంతంగా ముందుకు తీసుకెళ్లడానికి అడహాక్ గా రూ.10 వేల కోట్లు మంజూరు

(మిగతా 2లో)

ప్రజాతపన
prajathapana.com
News that matters

# రేపటి నుంచి ఐటీ కొత్త రూల్స్..

(మొదటిపేజీ తరువాయి)

రూ. 15.5 లక్షల ఆదాయంపైన స్టాండర్డ్ డిడక్షన్ రూ. 52,500గా ఉంటుంది.

## ఆదాయపు పన్ను శ్లాబ్స్‌లో మార్పు

కొత్త పన్ను విధానం ప్రకారం, ఆదాయం రూ. 7 లక్షలు దాటితే స్లాబ్స్ పద్ధతిలో పన్ను చెల్లించాలి. 0 నుంచి 3 లక్షల రూపాయల వరకు స్లాబ్‌లో పన్ను ఉండదు. 3 నుంచి 6 లక్షల రూపాయల వరకు 5 శాతం, 6 నుంచి 9 లక్షల రూపాయల వరకు 10 శాతం, 9 నుంచి 12 రూపాయల లక్షల వరకు 15 శాతం, 15 లక్షలకు పైబడిన వారికి 30 శాతం పన్ను కట్టాలి.ఒుం పరిమితి కూడా పెరుగుతోంది. ప్రభుత్వేతర ఉద్యోగులకు లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ 2002 సంవత్సరం నుంచి రూ. 3 లక్షలు ఉండగా, దాన్ని రూ. 25 లక్షలకు పెంచారు.

## తక్కువ పన్ను ప్రయోజనాలు

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 54, 54ఈ కింద లభించే ప్రయోజనాలు కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి తగ్గుతాయి. ఏప్రిల్ 01 నుంచి, ఈ సెక్షన్ల కింద మూలధన లాభాన్ని రూ. 10 కోట్ల వరకు మాత్రమే మినహాయిస్తారు. దీని కంటే ఎక్కువ మూలధన లాభంపై ఇండెక్సేషన్ బెనిఫిట్‌తో 20 శాతం చొప్పున పన్ను విధిస్తారు.

## లిస్టెడ్ డిబెంచర్లపై టీడీఎస్

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 193, నిర్దిష్ట సెక్యూరిటీలకు సంబంధించి చెల్లించే వడ్డీపై ుఆూను మినహాయిస్తుంది. ఆ సెక్యూరిటీ డీమెటీరియలైజ్డ్ రూపంలో ఉండి, గుర్తింపు పొందిన స్టాక్ ఎక్స్చేంజ్‌లో లిస్ట్ అయితే, అటువంటి సందర్భంలో చెల్లించే వడ్డీపై టీడీఎస్ కట్ చేయరు. ఇది మినహా మిగిలిన అన్ని చెల్లింపులపై 10 శాతం ుఆూ కట్ చేస్తారు.

## మ్యూచువల్ ఫండ్స్‌పై పన్ను

ఏప్రిల్ 1 నుంచి, డెట్ మ్యూచువల్ ఫండ్స్‌పై ఒుఅఉ టాక్స్ ప్రయోజనం ఉండదు. ఈ ప్రకారం, ఏప్రిల్ 1 నుంచి డెట్ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులపై లాభాలన్నీ స్వల్పకాలిక మూలధన లాభాల (ూుఅఉ) పన్ను పరిధిలోకి వస్తాయి. మార్కెట్ లింక్డ్ డిబెంచర్లలో పెట్టుబడులు ఏప్రిల్ 1 నుంచి స్వల్పకాలిక మూలధన ఆస్తుల పరిధిలోకి వస్తాయి. మార్కెట్-లింక్డ్ డిబెంచర్ల బదిలీ, రిడెంప్షన్ లేదా మెచ్యూరిటీ ద్వారా వచ్చే మూలధన లాభాలకు స్వల్పకాలిక మూలధన లాభాల పన్నును చెల్లించాల్సి ఉంటుంది.సంవత్సరానికి రూ. 5 లక్షల కంటే ఎక్కువ జీవిత బీమా ప్రీమియం ద్వారా వచ్చే ఆదాయం కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి (ఏప్రిల్ 1, 2023 నుంచి) పన్ను పరిధిలోకి వస్తుంది.

## సీనియర్ సిటిజన్లకు ప్రయోజనాలు

సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీమ్ (ూఆూూ) కింద పెట్టుబడి పరిమితిని రూ. 15 లక్షల నుంచి రూ. 30 లక్షలకు పెంచగా, ఏప్రిల్ 1 నుంచి ఇది వర్తిస్తుంది.

## ఈ-గోల్డ్‌పై పన్ను లేదు

ఏప్రిల్ నెల నుంచి, భౌతిక బంగారాన్ని ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసిప్ట్స్‌గా ఇఉఖీను భౌతిక బంగారంగా మార్చుకుంటే దానిపై ఎటువంటి మూలధన లాభాల పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే, ఈ ప్రయోజనాన్ని పొందడానికి, సెబి రిజిస్టర్డ్ వాల్ట్ మేనేజర్ ద్వారా ఈ పనిని చేయాల్సి ఉంటుంది.ఆన్‌లైన్ గేమ్ ఆడి డబ్బు గెలిస్తే, అలాంటి లాభాలపై ఏప్రిల్ నెల నుంచి భారీ పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఆదాయపు పన్ను చట్టంలోని కొత్త సెక్షన్ 115 ఃఃఏ ప్రకారం, గెలుపు రూపంలో వచ్చిన ఆదాయంపై 30% పన్ను విధిస్తారు. ఈ పన్ను టీడీఎస్ రూపంలో తీసివేస్తారు.

# మురికి కాలువల శుభ్రత



**ప్రజాతపన ,**

ఎన్.ఎస్.ఎస్. స్పెషల్ క్యాంప్ లో భాగంగా ఆరవ రోజు బాలయేసు డిగ్రీ కళాశాల వాలంటీర్లు గ్రామ వీధులలోని మురికి కాలువలలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తీసివేసి, దోమలు, ఈగలు పెరగకుండా బ్లీచింగ్ పౌడర్ ను చల్లారు. అలాగే పర్యావరణం, పరిసరాల శుభ్రత, విద్య, ఆరోగ్యం, ఆహారానికి సంబంధించిన వాక్యాలను ముఖ్యమైన ప్రదేశాల్లోని గోడలపై రాసి గ్రామస్థులకు అవగాహన కలిగించారు. ఇందులో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ రెడ్డి, ప్రోగ్రాం అధికారి అశ్వత్థ నారాయణ, అధ్యాపకులు వేణు, రఘు, హరీష్, రమేష్ పాల్గొన్నారు.

# తగ్గనున్న మందుల రేట్లు

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చింది. కస్టమ్స్ సుంకం నుంచి పూర్తి మినహాయింపును పొందేందుకు, వ్యక్తిగత దిగుమతిదారు కేంద్ర లేదా రాష్ట్ర డైరెక్టర్ హెల్త్ సర్వీసర్ నుంచి, జిల్లా వైద్య అధికారి/జిల్లా సివిల్ సర్జన్ నుండి సర్టిఫికేట్‌ను సమర్పించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు ఔషధాలపై 10 శాతంగా ప్రాథమిక కస్టమ్స్ సుంకం ఉంది.కొన్ని వర్గాల ప్రాణాలను రక్షించే మందులు, టీకాలపై రాయితీ రేటు 5 శాతంగా కేంద్రం ఉంచింది. వెన్నెముక కండరాల క్షీణత, కండరాల బలహీనత చికిత్స కోసం ఇప్పటికే పేర్కొన్న ఔషధాలకు మినహాయింపులు ఇస్తూ ఆర్థిక శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. 10 కిలోల బరువున్న పిల్లలకు, కొన్ని అరుదైన వ్యాధుల చికిత్సకు వార్షిక ఖర్చు సంవత్సరానికి 10 లక్షల నుంచి 1 కోటి కంటే ఎక్కువ అవుతుంది. చికిత్స జీవితకాలం ఉండటం వల్ల ఔషధ మోతాదు ఖర్చు పెరుగుతుందని కేంద్రం అంచనా వేసింది. కస్టమ్స్ సుంకం మినహాయింపు వలన గణనీయమైన ఖర్చు ఆదా అవుతుందని రోగులకు అవసరమైన ఉపశమనం లభిస్తుందని కేంద్రం భావించింది. వివిధ క్యాన్సర్ల చికిత్సలో ఉపయోగించే పెంబ్రోలిజుమాబ్ మందులకు ప్రాథమిక కస్టమ్స్ సుంకం నుంచి కేంద్రం పూర్తిగా మినహాయింపు ఇచ్చింది.

# శ్రీరామ నవమి రోజున పెను ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

ప్రమాదం జరిగిన తర్వాత కూడా చాలా సేపటి వరకు అగ్నిమాపక సిబ్బంది, అంబులెన్స్, 108 వాహనాలు సంఘటనా స్థలానికి చేరుకోలేదని తెలుస్తోంది. కొంత మందిని స్థానికులే ఎలాగోలా బయటకు తీశారు. కొందరి పరిస్థితి విషమంగా ఉంది.పటేల్ నగర్ ప్రాంతంలోని మహదేవ్ జులేలాల్ ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు జరుగుతున్నాయి. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఆలయంలో స్థలం తక్కువ కారణంగా కొందరు ఆలయ ప్రాంగణంలో ఉన్న మెట్లబావిపై కూర్చున్నారు. అయితే ప్రమాదవశాత్తు మెట్లబావి పైకప్పు కూలిపోయింది. దీంతో 25 మంది భక్తులు బావిలో పడిపోయారు. ఈ ప్రమాదం సమాచారమందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. నిచ్చెన, తాళ్ల సాయంతో భక్తులను బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటివరకు 10మందిని కాపాడి వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. బావి లోతు 50 అడుగుల పైనే ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి

శ్రీరామనవమివేళ మధ్యప్రదేశ్‌ఇండోర్ స్నేహ్ నగర్ పటేల్ నగర్ శ్రీ బోలేశ్వర్ మహాదేవ్ ఝూలేలాల్ మందిరంలోఘోర ప్రమాదం జరిగింది. దేవాలయంలోని మెట్ల బావి వద్ద భక్తులు పూజలు చేస్తుండగా పైకప్పు కూలిపోయింది. దీంతో భక్తులు బావిలో పడిపోయారు. ఇప్పటివరకూ 15 మందిని కాపాడారు. ఆరుగురు చనిపోయినట్లుగా అధికారులు నిర్ధారించారు. రెస్క్యూ టీమ్ సహాయక చర్యలు కొనసాగిస్తోంది. క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు.ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోగ్రాఖ్బంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తోప్రధాని మాట్లాడారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని కోరారు. మరోవైపు కలెక్టర్, కమిషనర్‌లతో మాట్లాడిన చౌహాన్ ఘటనపై విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం పరిహారం ప్రకటించింది.మరోవైపు ఘటనపై పలువురు కేంద్ర మంత్రులు, రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు.

# వైభవంగా భద్రాచల సీతారాముల కళ్యాణం

(మొదటిపేజీ తరువాయి)

పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.స్వామివారి కల్యాణ వేడుకకు హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, హైకోర్టు న్యాయమూర్తి నవీన్ రావు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్సీ తాతా మధు తదితరులు హాజరయ్యారు. ఉదయం 10:30 గంటలకు కల్యాణం ప్రారంభం కాగా.. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యకు రుత్వికులు జీలకర్ర బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రాముడు మాంగళ్యధారణ చేశారు. సీతారాముల కళ్యాణోత్సవం ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో సాగింది. ప్రతి ఏడాది కంటే ఈసారి భిన్నంగా శ్రీరామ నవమి వేడుకలు జరిగాయి. మిథిలా స్టేడియానికి సువర్ణ ద్వాదశ వాహనాలపై స్వామి అమ్మవార్లు ఊరేగింపుగా వచ్చారు. కల్యాణాన్ని కనులారా వీక్షించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చారు.కళ్యాణోత్సవం సందర్భంగా మిథులా స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ వేడుక కోసం ఆలయాన్ని అందంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణం మొత్తం విద్యుత్ దీపాలతో కళకళలాడింది.శ్రీ రామ నవమి సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న రాములవారి ఆలయాల్లో శ్రీరాముడిని భక్తులు దర్శించుకుంటున్నారు. కొన్నిచోట్ల శోభా యాత్రను నిర్వహిస్తున్నారు. ఒంటిమిట్టలోని కోదండరామాలయానికి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. టీటీడీ ఆధ్వర్యంలో ఒంటిమిట్టలో శ్రీరామనవమి బ్రహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఒంటిమిట్టలో శ్రీ కోదండరామస్వామి వారికి శ్రీరామనవమి సందర్భంగా కళ్యాణోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేసింది.

# రుణాలపై కేంద్రం ఆంక్షలు సరికాదు

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని కోరారు. దయాఫ్రంవాల్ ప్రాంతంలో చేయాల్సిన మరమ్మతులకు దాదాపు రూ.2020 కోట్లు ఖర్చు చేయాల్సి ఉందని, వెంటనే ఈ నిధులు విడుదల చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా ఖర్చుచేసిన రూ.2600.74 కోట్లను సత్వరమే రీయింబర్స్ చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ రూ. 55,548 కోట్లుగా నిర్ధారించిందని, దీనికి వెంటనే ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు ప్రాజెక్టుకు సంబంధించి ఇతరత్రా అంశాలను కూడా చర్చించారు సీఎం. రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హోదా ఇస్తామంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్రం హామీ ఇచ్చిందని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని మరోసారి సీఎం జగన్ విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీలో ఏపీ సీఎం జగన్ నిన్న రాత్రి 11 గంటలకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని సమస్యలు, రాష్ట్రవిభజన సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ముందస్తుగా పదివేల కోట్లు మంజూరు చేయాలని అమిత్‌షాను రిక్వస్ట్ చేసినట్టు సీఎంవో ప్రకటించింది. పోలవరంతోపాటు రాష్ట్ర విభజన సమస్యల పరిష్కారానికి కూడా రిక్వస్ట్ చేసినట్టు తెలుస్తోంది. విభజన జరిగి తొమ్మిదేళ్లు అయినా ప్రధాన సమస్యలు పరిష్కారం కావడం లేదని అమిత్‌షా దృష్టికి సీఎం జగన్ తీసుకెళ్లారని చెబుతున్నారు. దానిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రత్యేక హోదాతోపాటు రాష్ట్రానికి రావాల్సిన నిధులు, తెలంగాణ వద్ద పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అమిత్‌షాతో సమారు 40 నిమిషాల పాటు సీఎం జగన్ సమావేశమయ్యారు. పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీలు చాలా వరకు అమలు కాలేదని వాటిని వీలైనంత త్వరగా అమలు చేయాలని రిక్వస్ట్ చేసినట్టు తెలుస్తోంది. పోలవరం డయా ఫ్రం వాల్ దెబ్బతిందని... దాని మరమ్మతుకు 2020 కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉందని వాటిని విడుదల చేయాలని వేడుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటి వరకు 2600.74 కోట్లు ఖర్చు పెట్టిందని వాటిని రీయింబర్స్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు అంచనాలను 55,548 కోట్లుగా టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ తేల్చిందని వాటిని కూడా జమ చేయాలని కోరారు.

# కరోనా తర్వాత ఆకస్మిక హార్ట్ ఎటాక్ లు

(మొదటిపేజీ తరువాయి)

ఆందోళనకరమైన అంశంపై కేంద్ర ఆరోగ్య మంత్రి మన్ సుఖ్ మాండవీయ స్పందించారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) అధ్యయనం మొదలు పెట్టినట్టు చెప్పారు. ఫలితాలు రెండు నెలల్లో వస్తాయని తెలిపారు. “హార్ట్ ఎటాక్ కారణంగా ఆకస్మిక మరణాలను చూస్తున్నాం. ఈ అంశంపై సైంటిస్టులతో నేను మూడు సార్లు భేటీ నిర్వహించాను. ఐసీఎంఆర్ సైతం అధ్యయనం చేపట్టింది. వ్యాక్సినేషన్, కోమార్బిడిటీ డేటా మా వద్ద ఉంది”అని మంత్రి వెల్లడించారు. కనుక ఐసీఎంఆర్ అయినా హార్ట్ ఎటాక్ కారణాలను వెలుగులోకి తీసుకొస్తుందని ఆశిద్దామని అన్నారు.

# రాజకీయ ప్రసంగాలపై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ**

రాజకీయ విద్వేష ప్రసంగాలపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ నాయకులు రాజకీయాల కోసం మతాన్ని వాడుకోవడం ఆపినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. విద్వేష ప్రసంగాలు ఓ విష వలయం అని.. రాజకీయాలను మతంలో కలపడం అనేక సమస్యలకు దారి తీస్తుందని వివరించింది. విచ్ఛిన్న శక్తులే ఇలాంటి పను చేస్తున్నాయని పేర్కొంది. ఇది ప్రజస్వామ్యానికి చాలా ప్రమాదం అని.. దీన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం తక్షణమే ఓ మార్గం చూడాలని ధర్మాసనం సూచించింది. ఇటీవలే తీర్పులోనూ సుప్రీంకోర్టు ఇదే విషయాన్ని నొక్కిచెప్పిందని న్యాయమూర్తులు కె.ఎం జోసెఫ్, బి.వి నాగరత్న ధర్మాసనం గుర్తు చేసింది. టీవీలు, పేపర్లు, సామాజిక మాధ్యమాల వేదికలపై ఇటీవల విద్వేష ప్రసంగాలు ఎక్కువయ్యాయని అభిప్రాయం వ్యకం




చేశారు. మత విద్వేషకర వ్యాఖ్యలు చేస్తూ.. గొడవలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు.ఇలాంటి విద్వేషకర వ్యాఖ్యలు చేసే ఎంత మందిపై కోర్టు ధిక్కరణ చర్యలు చేపట్టగలమని ధర్మాసనం ప్రశ్నించింది. తోటి వారిపై, సామాజిక వర్గాలపై విద్వేష వ్యాఖ్యలు చేయబోమని ప్రజలు ప్రమాణం చేస్తే బాగుంటుందని సుప్రీం అభిప్రాయం వ్యక్తం చేసింది. దివంగత ప్రధానులు జవహార్ లాల్ నెహ్రూ, అటల్ బిహారీ వాజ్ పేయి వంటి వారి ప్రసంగాలు ఎంతో హుందాగా ఉండేవని గుర్తు చేసింది. విద్వేష ప్రసంగాలపై త్వరగా రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోలేకపోతున్నాటని ఆగ్రహం వ్యక్తం చేసింది. అందుకే కోర్టులకు పని పడుతోందని వ్యాఖ్యానించింది. ఇలా రాష్ట్ర ప్రభుత్వాలు మౌనంగా ఉంటే.. దానికి అర్థం ఏంటని ప్రశ్నించింది. రాష్ట్రాలు ఏమో కానీ కేంద్ర ప్రభుత్వానికి వర్తించవని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అన్నారు.కేరళ, తమిళనాడుల్లో నేతల విద్వేష ప్రసంగాల ఉదంతాలను కూడా ఈ పిటిషన్ తో కలిపి విచారించాలని కోరారు. వాటికి సంబంధించిన వీడియో క్లిప్ ల ప్రదర్శనకు అనుమతించాలని కోరడంతో దీన్ని ఒక డ్రామాగా మార్చొద్దని ధర్మాసనం పేర్కొంది. దేనికైనా ఒక పద్ధతి ఉంటుందని సూచించింది. తాము వీడియో క్లిప్ లు చూడాలని పిటిషనర్లు భావిస్తే.. అదే విషయాన్ని పిటిషన్ లో చేర్చమని తెలిపింది. అలాగే విచారణను ఏప్రిల్ 28వ తేదీకి వాయిదా వేసింది.

# ఘనంగా సీతారాముల రథోత్సవం

**తుగ్గలి**

మండల కేంద్రమైన తుగ్గలిలో శ్రీరామ నవమి పండుగ సందర్భంగా సీతారాముల రథోత్సవాన్ని గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. సాయంకాలం 3 గంటలకు వి.ఆర్.ఓ. క్రిష్ణారెడ్డి ఇంటి నుండి కుంభోత్సవాన్ని నిర్వహించి, అనంతరం వడ్డె గంగాధర ఇంటి నుండి త్రెడ్లు,ఉప్పర చిన్న రంగన్న ఇంటి నుండి గొలుసులు తీసుకువచ్చి సాయంకాలం 5:30 గంటలకు గ్రామ ప్రజలు మరియు గ్రామ పెద్దలు మరియు గ్రామ సర్పంచ్ హరిజన రామాంజనేయులు,విఆర్ఓ రహిమాన్, ఎస్ఐ మల్లిఖార్జున ఆధ్వర్యములో రథోత్సవ వేడుకలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.గ్రామ



ప్రజలు,యువకులు రథోత్సవ వేడుకలలో సంతోషంగా పాల్గొని రథం యొక్క కలశాన్ని నమస్కరించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు.రథోత్సవ కార్యక్రమంలో ఎటువంటి అల్లర్లు జరగకుండా తుగ్గలి ఎస్సై మల్లికార్జున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రజాతపన
prajathapana.com
News that matters

# విజయనగరంలో రాజుల పోరు

**విజయనగరం:**

విజయనగరం జిల్లా టీడీపీలో ఆసక్తికమైన చర్చ జరుగుతోంది. రాజుగారితో పెట్టుకుంటే ఇంతే సంగతులు.. దానికి ఈ ఇద్దరు ఎమ్మెల్యేలే నిదర్శనం అని చెవులు కొరికేసుకుంటున్నారు. ఆ ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలలో ఒకరు మీసాల గీత.. ఇంకొకరు కొండపల్లి అప్పలనాయుడు అని ఉదహరిస్తున్నారు. వాస్తవానికి ఉమ్మడి జిల్లా టీడీపీలో పూసపాటి అశోక్‌గజపతిరాజుదే పెత్తనం. పార్టీ పెద్దలు అశోక్ మాటను కాదనే పరిస్థితి లేదు. ఆ విషయం తెలిసినా.. వివిధ సమీకరణాలను ముందు పెట్టి రాజకీయం చేయాలని చూస్తారు నాయకులు. అప్పటికి ఆ రాజకీయ ఎత్తుగడలు ఆసక్తి కలిగించినా.. చివరికి ఎవరిది పైచెయ్యి అవుతుందో తెలుగు తమ్ముళ్లకు తెలుసు.మీసాల గీత 2014లో విజయనగరం టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ సమయంలో విజయనగరం ఎంపీగా ఉన్నారు అశోక్‌గజపతి రాజు. ఇక అప్పలనాయుడు గజపతినగరం ఎమ్మెల్యే. అప్పలనాయుడుకు 2019లో తిరిగి పోటీ చేసే ఛాన్స్ దక్కినా.. గీత మాత్రం స్టాండ్ బై అయ్యారు. ఆ ఎన్నికల్లో అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు పోటీ చేసి ఓడిపోయారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న తనను కాదని కుమార్తెకు సీటు ఇప్పించుకున్నారని గీత రుసరుసలాడేవారు. క్రమంగా అశోక్‌తో గ్యాప్ రావడం.. కోటలో ఉన్న టీడీపీ ఆఫీసుకు వెళ్లకపోవడం చేసేవారు గీత. వన్ ఫైన్ మాణింగ్ ఏకంగా విజయనగరంలో జిల్లా టీడీపీ ఆఫీసు అని కొత్త దుకాణం తెరిచారు. ఈ చర్యలపై పార్టీ పెద్దలకు ఫిర్యాదులు వెళ్లాయి. గీత ఆఫీసు ఏర్పాటు చేయడం వెనుక అప్పలనాయుడు సహకారం ఉందని పార్టీ కేడర్ సమాచారం. దీంతో గజపతినగరంలోనూ అశోక్ వేగంగా పావులు కదిపి మాజీ ఎమ్మెల్యే ప్రాధాన్యం తగ్గించినట్టు చెబుతున్నారు .గజపతినగరంలో అప్పలనాయుడు ప్లేస్‌లో కరణం శివరామకృష్ణను అశోక్‌గజపతిరాజు ప్రోత్సహిస్తున్నారని టాక్. దీంతో టీడీపీ ఇంఛార్జ్‌గా ఉన్న అప్పలనాయుడు కుతకుతలాడుతున్నారు. ఈ మధ్య కాలంలో ఇంఛార్జ్‌తో సంబంధం లేకుండా గజపతినగరంలో టీడీపీ కార్యక్రమాలు జరిగిపోతున్నాయి. అటు విజయనగరంలోనూ గీతను దగ్గరకు రానివ్వడం లేదు అశోక్ వర్గం. గజపతినగరంలో మాజీ ఎమ్మెల్యే పరిస్థితి ఇరకాటంలో పడింది. ఇటీవల ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కోసం కొందరు టీడీపీ నేతలు జిల్లాకు వచ్చారు. ఆ ప్రచారంలో గీత, అప్పలనాయుడు పాల్గొన్నప్పటికీ.. వీళ్లతో మాట్లాడేందుకు పార్టీ నేతలు ఇబ్బంది పడ్డట్టు తెలుస్తోంది. మీ దగ్గరకు వచ్చి ఎన్నికల గురించి మాట్లాడటం అశోక్‌గజపతిరాజుకు నచ్చడం లేదని ఈ ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలకు ముఖం మీదే చెప్పినట్టు ప్రచారం జరుగుతోంది. మీకు మాకు తగువు లేదు.. కానీ మీకు రాజుగారికి విభేదాలు ఉన్నాయి.. వాటి మధ్యలోకి మమ్మల్ని లాగొద్దు అని ఆ నాయకులు చెప్పారని టాక్.తమకు పార్టీలో ఎదురవుతున్న పరిణామాలపై ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు గీత, అప్పలనాయుడులు అనుచరులతో సమావేశమై చర్చించారు. పార్టీ బలోపేతం కోసం పనిచేస్తుంటే.. ఈ అవమానాలు అవసరమా అని ప్రశ్నించినట్టు సమాచారం. విలువ.. గుర్తింపు లేని చోట ఏం పనిచేయగలం.. ఎన్నాళ్లు ప్రయాణించగలం అని మాజీ ఎమ్మెల్యేలు కుమిలిపోతున్నట్టు చర్చ జరుగుతోంది. మరి.. రాజుగారితో వీరిద్దరూ యుద్ధానికి దిగుతారో.. శక్తి చాలక సైలెంట్ అయిపోతారో చూడాలి.

# శ్రీ కాళహస్తిలో పోలీసులు వర్సెస్ జనసైనికులు

**తిరుపతి:**

శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినూత కోటా చేపట్టిన దీక్షను భగ్నం చేయడానికి ప్రయత్నించిన పోలీసులపై జనసేన కార్యకర్తలు రాళ్లు రువ్వారు. దీంతో పోలీసులపై తీవ్ర గాయాలు అయ్యాయి. సీఐతో పాటు ఎస్ఐ కు కూడా రాళ్లు బలంగా తగలడంతో గాయాలయ్యాయి. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించారు. పెద్ద ఎత్తున పోలీసులు కోటా వినూత దీక్ష శిబిరం వద్ద మోహించారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. మూడు రోజులుగా శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినూత కోటా తన భర్త తో కలిసి ఆమరణ దీక్ష చేస్తున్నారు. తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామం లో రోడ్డుకు అడ్డంగా నిర్మిస్తున్న లాంకో/ఈసీఎల్ సంస్థ కాంపౌండ్ వాల్ ను వ్యతిరేకిస్తూ ఈ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. గోడ నిర్మాణం నిలిపివేసే వరకు దీక్ష విరమించేది లేదని వారు స్పష్టం చేశారు. గోడ నిర్మిస్తే ఐదు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయని గత వారం రోజులుగా చిందేపల్లి గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారు. గ్రామస్తులకు అండగా నిలబడ్డ జనసేన నాయకులు ఈసీఎల్ పరిశ్రమ వద్ద తమ మద్దతుదారులతో కలిసి ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. మూడు రోజులుగా దీక్ష చేస్తున్న వినూత , ఆమె భర్త ఆరోగ్య పరిస్థితి దిగజారుతూండటంతో ... వైద్యులు తక్షణ వైద్యం కోసం ఆస్పత్రికి తరలించాలని పోలీసులకు సూచించారు. వినూత దంపతులకు ఏదైనా జరిగితే ఊరుకునేది లేదని జనసేన నేతలు హెచ్చరిస్తున్నారు. అయితే పోలీసులు మాత్రం 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ఎటువంటి సమావేశాలు, ర్యాలీలకు అనుమతి లేదని రాతపూర్వకంగా వినూతకు ముందుగానే నోటీసులు ఇచ్చారు. అయితే వినూత ఈ ఆదేశాలను పట్టించుకోలేదు. దీక్ష ప్రారంభించారు. కోట వినూత దీక్షపై జనసేన పార్టీ కూడా స్పందించింది. చిందేపల్లి రోడ్డును ఓ కార్పొరేట్ కంపెనీ మూసేసి ప్రజలకు ప్రవేశం లేదని హుకుం జారీ చేస్తే జిల్లా ప్రభుత్వ యంత్రాంగం చేష్టలుడిగి చేస్తోందని ఆ పార్టీ నేత నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. రహదారిని మూయవద్దన్న తమ పార్టీ నాయకులు, గ్రామస్తులపై పోలీసులు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన వారికి సంఘీభావం ప్రకటించారు.

# పొత్తులకు తలుపులు బార్లా...

**గుంటూరు:**

రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలతో కలిసి సీపీఐ ఎన్నికల బరిలో నిలవబోతుందని ప్రకటించారు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ. టీడీపీ, జనసేన, సీపీఐ కలిసే పోటీ చేస్తాయని ఆయన స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ లో పొత్తుల వ్యవహారంపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. పొత్తులు ఉంటాయని క్లారిటీ ఇచ్చారు. ఈసారి పొత్తులు పెట్టుకోవటం మాత్రమే కాదని, మా ఓట్లు తీసుకుంటే సీట్లు కూడా ఇవ్వాల్సిందేనని ఆయన అన్నారు. కలవడం అంటూ జరిగితే షరతులకు ఒప్పుకోవాల్సిందేనని నారాయణ స్పష్టం చేశారు. వీరుడు, సూరుడు అనుకున్న జగన్.. కేంద్రం దగ్గర మొకరిల్లుతున్నాడని విమర్శలు గుప్పించారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో వాళ్ల నాన్న వైఎస్ లో ఉన్న పోరాట స్ఫూర్తి జగన్ లో కనిపించడం లేదన్నారు నారాయణ. వాళ్ల నాన్న సిద్ధాంతాలకు కూడా పంగనామాలు పెట్టిన వ్యక్తి ఏపీ సీఎం జగన్ అని విమర్శించారు.రాష్ట్ర ప్రయోజనాల కోసం సలహాలు ఇచ్చినా తీసుకునే తత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి లేదని విమర్శించారు నారాయణ. పోలవరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలన్నారు. పోలవరం ఎత్తు పెంచడంతో పాటు నిర్వాసితులకు నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. పోలవరం విషయంలో విభజన హామీల హక్కులు సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం వెనుక బడిపోయిందన్నారు. మీకు పోరాడటానికి భయంగా ఉంటే అఖిల పక్షానికి ఢిల్లీ తీసుకువెళ్ళండి, విభజన హామీలు మేం సాధించుకు వస్తామని, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు.పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించకుండా ఉండాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట సామూహిక నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను సిపిఐ నేత నారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ అధ్యక్షత వహించి అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. సీఎం జగన్ పోలవరం ప్రాజెక్టు విషయంలో వాళ్ళ నాన్న పేరు నిలబెడతాడా లేక పంగాణామం పెడతారా అని ప్రశ్నించారు. బీజేపీ, వైసీపీలు ఒకే రాజకీయం రాష్ట్రంలో చేస్తున్నాయని, పోలవరం ప్రాజెక్టు విషయంలో ఎందుకు కలిసి పనిచేయడం లేదని ప్రశ్నించారు.పోలవరం ఎత్తు తగ్గిస్తే దిగువ ప్రాంతాలకు, పవర్ ప్రాజెక్టులకు, ఉత్తరాంధ్ర, కృష్ణా జిల్లాలకు నీరు అందదని నారాయణ అన్నారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో కేంద్రంపై ఒత్తిడి చేయమంటే, ఒక్కడే మోడీ దగ్గరకు వెళ్ళటంతో సరిపెట్టుకుంటున్నారని నారాయణ అన్నారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని, పోలవరం ఎత్తు పెంచడంతో పాటు నిర్వాసితులకు నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. పోలవరం విషయంలో విభజన హామీల హక్కులు సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం వెనుకంజ వేసిందన్నారు. మీకు పోరాడటానికి భయంగా ఉంటే అఖిల పక్షానికి ఢిల్లీ తీసుకువెళ్ళండి, విభజన హామీలు మేం సాధించుకు వస్తాం అని నారాయణ అన్నారు. జగన్ సర్కార్ తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు.

# జేడీఎస్ సంగతేంటీ

**బెంగళూరు:**

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. రాష్ట్రంలో మే 2023న ఒకే విడతలో ఎన్నికలు జరగనుండగా, మే 10న ఫలితాలు వెలువడనున్నాయి. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ విషయాన్ని ప్రకటించారు. దక్షిణాది రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి తన అధికారాన్ని నిలబెట్టుకోవడానికి యత్నిస్తుంటే.. మరోసారి అధికారంలోకి రావడానికి ప్రతిపక్షాలు కాంగ్రెస్, జెడిఎస్ తీవ్రంగా శ్రమిస్తున్నాయి. వీటన్నింటి మధ్య ఏబీపీ-సీ ఓటర్ ఒపీనియన్ పోల్ నిర్వహించడమే కాకుండా రాష్ట్ర ప్రజల మనోభావాలను తెలుసుకునేందుకు ప్రయత్నించింది. ఇందులో చాలా ఆశ్చర్యకర మైన ఫలితాలు వెలువడ్డాయి. పోటీ బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ఉన్నట్లు కనిపిస్తున్నా కుమారస్వామి పార్టీ జనతాదళ్ (సెక్యులర్) అంటే జేడీఎస్ కూడా కింగ్ మేకర్ కావచ్చని సర్వే చెబుతోంది. న్యూస్-సీఓటర్ ఒపీనియన్ పోల్ ప్రకారం కర్ణాటకలో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుచుకుంటుంది. కర్ణాటకలో కాంగ్రెస్ కు 115-127 సీట్లు వస్తాయని ఒపీనియన్ పోల్ తెలిపింది. బీజేపీకి 68 నుంచి 80 సీట్లు వస్తాయని అంచనా వేసింది. అదే సమయంలో జేడీఎస్ కు 23-35 సీట్లు వస్తాయని తెలుస్తోంది. ఇతరులకు 0-2 సీట్లు వస్తాయని అంచనా వేస్తున్నారు.ఏబీపీ-సీఓటర్‌తోపాటు మెట్రో, లోక్‌పోల్, పాపులర్ పోల్స్ డేటాను కూడా ఈ పోల్లో పొందుపరిచారు. జేడీఎస్ కు 23 నుంచి 35 సీట్లు వస్తాయని ఏబీపీ-సీ ఓటర్ సర్వే అంచనా వేయగా, కుమారస్వామి పార్టీకి 23 నుంచి 33 సీట్లు వస్తాయని మిగతా డేటా బట్టి తెలుస్తోంది. లోక్ పోల్ లో 21 నుంచి 27 సీట్లు, పాపులర్ పోల్స్ ప్రకారం జేడీఎస్ కు 42 సీట్లకు గాను 45 సీట్లు వస్తాయి. కాబట్టి జేడీఎస్ కు 27 నుంచి 35 సీట్లు వస్తాయని సర్వేల ఫలితాలు చెబుతున్నాయి. ఈ ఒపీనియన్ పోల్స్ ఫలితాలను పరిశీలిస్తే రాష్ట్రంలో ఈ పార్టీ గేమ్ ఛేంజర్ గా నిలుస్తుందని అర్థమవుతోంది.ఈ ఒపీనియన్ పోల్ లో 24 వేల 759 మంది అభిప్రాయం తీసుకున్నారు. కర్ణాటకలోని అన్ని స్థానాల్లో ఒపీనియన్ పోల్ నిర్వహించారు. మైనస్ 3 నుంచి మైనస్ 5 శాతం వరకు తేడా ఉందని ఒపీనియన్ పోల్ లో తేలింది.

ఏబీపీ న్యూస్-సీ ఓటర్ సర్వే ప్రకారం కర్ణాటకలో కాంగ్రెస్‌కు మెజారిటీ వచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్‌కు 115-127 సీట్లు వస్తాయని, మొత్తం ఓట్లలో 40.1 శాతం వస్తాయని సర్వే తెలిపింది. బీజేపీకి 34.7 శాతం ఓట్లతో 68-80 సీట్లు, జేడీఎస్‌కు 17.9 శాతం ఓట్లతో 23-35 సీట్లు వస్తాయని అంచనా వేసింది. ఇతర పార్టీలకు 7.3 శాతం ఓట్లు, 0-2 సీట్లు వస్తాయని అంచనా వేసింది.

కర్ణాటకలో ఎవరికి ఎన్ని సీట్లు?

బీజేపీ - 68-80

కాంగ్రెస్ - 115-127

జేడీఎస్ - 23-35

ఇతరులు - 0-2

కర్ణాటకలో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 38 శాతం ఓట్లు వచ్చాయి. ఈసారి కాంగ్రెస్ ఓట్ల శాతం 2 శాతానికి పైగా పెరిగే అవకాశం ఉందని సర్వే తెలిపింది. గత ఎన్నికల్లో బీజేపీకి 36 శాతం ఓట్లు వచ్చాయి. ఇది ఈసారి 1.3 శాతం తగ్గినట్లు తెలుస్తోంది. జేడీఎస్‌కు గతసారి 18 శాతం ఓట్లు రాగా, ఈసారి స్వల్పంగా తగ్గే అవకాశం ఉంది.

# తమిళనాట హిందీ ఉద్యమం

**చెన్నై:**

మిళనాడులో మళ్లీ భాషా ఉద్యమం జరగనుందా..కేంద్ర వైఖరిపై సీఎం స్టాలిన్ సీరియస్‌గా ఉన్నారా.. హిందీని వ్యతిరేకిస్తూ..మరో ఉద్యమం చేయాల్సిందేనని ముఖ్యమంత్రే చెప్పడం వెనుక ఆంతర్యమేంటి.. తమిళనాట మొదలైన దహీ వివాదం చివరకు ఉద్యమ రూపం దాల్చనుందా.. ఉన్నట్లుండి హిందీ భాష గొడవేంటి.. అసలేం జరిగింది. తెలుసుకుందాం..తమిళనాడులో భాషాభిమానం ఏ రేంజ్ లో ఉంటుందో చెప్పక్కర లేదు. మాతృభాషను తప్ప మరో భాషను ఒప్పుకోరు..హిందీ పదం కనిపిస్తే చాలు ఆవేశంతో ఊగిపోతారు. ఇప్పటికే స్టాలిన్ ప్రభుత్వం హిందీని తమపై రుద్దవద్దని పలుసార్లు చెప్పింది. అయినా కేంద్రం వదలడం లేదు. తాజాగా మరోసారి హిందీ భాష గొడవ మొదలైంది. హిందీని వ్యతిరేకిస్తూ మరో ఉద్యమం చేయాల్సి వస్తుందని ముఖ్యమంత్రి స్టాలినే చెబుతున్నారు. నందిని పెరుగు ప్యాకెట్.. దీనిపై తమిళం లేదు. హిందీ భాషలో దహీ అని ఉంది..హిందీలో దహీ అంటే పెరుగు అని అర్థం..ఇదే తమిళనాట రచ్చరచ్చ అవుతోంది. పెరుగు ప్యాకెట్లపై దహీ ఉండొద్దని.. దీన్ని ఎంతమాత్రం సహించమంటున్నారు సీఎం స్టాలిన్.ఇండియన్ ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా.. దక్షిణాది రాష్ట్రాలపై హిందీని రుద్దుతోందని, పెరుగుకు సమానమైన తమిళ పదాన్ని ఉపయోగించాలని కోరారు. ప్రజల మనోభావాలను గౌరవించాలని స్టాలిన్ ట్వీట్ చేశారు. తమిళం, కన్నడం మాట్లాడే రాష్ట్రాల్లో కూడా పెరుగు ప్యాకెట్లపై దహీ అనే హిందీ పదాన్ని వాడుతున్నారని? ఇలాంటి చర్యలు దక్షిణాది నుంచి హిందీని శాశ్వతంగా బహిష్కరించేలా చేస్తాయని స్టాలిన్ స్పష్టం చేశారు.ఈఊాంఎ సూచనలను రాష్ట్రంలో ఎట్టిపరిస్థితుల్లో అమలు చేయబోమని, పెరుగు ప్యాకెట్లపై పెరుగు అనే పదానికి తమిళ సమానమైన తైర్ అని ముద్రించాలని ఆ రాష్ట్ర డెయిరీ అభివృద్ధి మంత్రి ఎస్ఎం నాసర్ చెప్పారు. తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలు ఇటీవల పెరుగు సాచెట్లపై స్థానిక పేర్లను ఉపయోగించాలని కోరాయి. కానీ..తమిళం & కన్నడ భాషల్లో కాకుండా, హిందీలో లేబుల్ వేయాలని..నందిని డైరీ సంస్థకు ఈఊాంఎ నోటీసులిచ్చింది. దీంతో స్టాలిన్ భగ్గుమన్నారు.పెరుగు ప్యాకెట్లపై హిందీని ముద్రించాలని నందిని పాల ఉత్పత్తి సంస్థకు కేంద్రం ఆదేశాలు ఇవ్వడంతో.. సీఎం స్టాలిన్ ఘాటుగా స్పందించారు. త్వరలోనే భాషా ఉద్యమాలతో అందరికీ బుద్ధి చెబుతామని సీరియస్ అయ్యారు. గురువారం తమిళనాడు పాల ఉత్పత్తి దారుల సంఘం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసింది. ఇందులో కేంద్ర వైఖరిపై..హిందీ రుద్దుడుపై ఏం చేయాలో నిర్ణయించనున్నారు.ఇదే విషయంపై తమిళనాడు బిజెపి అధ్యక్షుడు అన్నామలై స్పందిస్తూ.. సీఎం స్టాలిన్ వ్యాఖ్యలను సమర్థించారు. రాష్ట్ర పరిధిలో ఉన్న అంశాలపై కేంద్ర సంస్థల జోక్యం తగదన్నారు. పెరుగు ఉత్పత్తులపై హిందీ వేయాలన్న నిబంధన తగదని చెప్పారు. ఈ విషయంపై తాము కేంద్రంతో మాట్లాడుతామని తెలిపారు. ఇదే విషయాన్నీ తమకు ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళతామని చెప్పారు అన్నామలై

# టీఎస్ పీఎస్సీ కొత్త షెడ్యూల్

**హైదరాబాద్:**

ఎస్‌పీఎస్‌సీ క్వశ్చన్ పేపర్ లీక్ వ్యవహారంలో ఒకవైపు సిట్ దూకుడుగా విచారణ చేస్తుండగా.. మరోవైపు పరీక్షల నిర్వహణకు కొత్త షెడ్యూల్ విడుదలైంది. అయితే, ఈసారి పరీక్షలు కొత్త విధానంలో పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ అండ్ ఓఎంఆర్ విధానం అమలు చేయనున్నట్లు సమాచారం. అవును, పేపర్స్ లీకేజీ ఎపిసోడ్‌లో గుట్టు మొత్తం విప్పేందుకు సిట్ ప్రయత్నిస్తుంటే, డ్యామేజీ కంట్రోల్ కోసం రంగంలోకి దిగింది టీఎస్‌పీఎస్‌సీ. రద్దైన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ంఇఇ నియామక పరీక్షలను తిరిగి నిర్వహించేందుకు కొత్త షెడ్యూల్‌ను ప్రకటించింది. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ పోస్టులకు మే 8న, అగ్రికల్చర్, మెకానికల్ పోస్టులకు మే 9న పరీక్షలు నిర్వహించనుంది. ఇక, సివిల్ పోస్టులకు మే 21న ఎగ్జామ్ కండక్ట్ చేయనుంది తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్. పేపర్స్ లీకేజీతో ఈసారి కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకుంటోంది. కొన్నింటికీ ఆన్‌లైన్‌లో, మరికొన్నింటికీ ాఓఖీ విధానంలో పరీక్షలు నిర్వహించబోతోందిమరోవైపు, పేపర్ లీకేజీ కేసులో మరింత దూకుడు పెంచింది సిట్. ఇప్పటివరకు 84మంది గ్రూప్-1 అభ్యర్థులను ప్రశ్నించి కీలక సమాచారం రాబట్టింది. అయితే, లేటెస్ట్‌గా కొత్త విషయం ఒకటి బయటికొచ్చింది. ం1 ప్రవీణ్ తన కోసమే గ్రూప్-1 పేపర్‌ను కొట్టేసినట్టు సిట్ దర్యాప్తులో తేలింది. ఆ తర్వాత ప్రవీణ్ నుంచి టీఎస్‌పీఎస్-సీ ఉద్యోగులతోపాటు మొత్తం 12మందికి పేపర్ చేరినట్టు తేల్చింది. ఇందుకు సంబంధించిన ఆధారాలను ప్రవీణ్, రాజశేఖర్, షమీమ్, రమేష్, సురేష్ దగ్గర్నుంచి సేకరించింది సిట్.పేపర్ ముందుగా 12మందికి చేరినట్టు ఆధారాలు దొరికాయ్. డాక్యా నాయక్, రాజేందర్ కలిసి ంఇ పేపర్‌ను కొన్నట్టు గుర్తించారు అధికారులు. ంఇ పరీక్ష రాసిన నలుగురు నిందితుల నుంచి కీలక సమాచారం రాబడుతోంది సిట్. అసలు, సూత్రధారులెవరనేది కనిపెట్టేందుకు ఇంటరాగేట్ చేస్తోంది. ఇక, గ్రూప్-1 పేపర్ లీకేజీ కేసులో ముగ్గురు నిందితులను వారంరోజుల కస్టడీకి ఇవ్వాలని కోరింది సిట్. ఈ పిటిషన్ రేపు విచారణను రానుంది. ఒకవైపు రద్దుచేసిన పరీక్షలను తిరిగి నిర్వహించేందుకు ప్రక్రియ మొదలుపెడితే, అసలు లీకేజీ వెనక కుట్రధారులెవరో, ఎవరెవరు ఇందులో ఉన్నారో కనిపెట్టేందుకు ప్రయత్నిస్తోంది సిట్.

# పార్లమెంటు వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు

**అత్యవసరంగా జేపీసీ ని వేయండి**
**ఏఐసీసీ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ రాజీవ్ గౌడ డిమాండ్.**

**విజయవాడ**

పార్లమెంటు వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని, దీనివలన ప్రపంచానికి చెడు సాంకేతాలు వెళ్తున్నాయని ఏఐసిసి అధికార ప్రతినిధి ప్రొఫెసర్ రాజీవ్ గౌడ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విజయవాడ ఆంధ్ర రత్న భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు తో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో పార్లమెంటును భ్రష్టు పట్టించింది ఎవరని ఆయన మోడీని ప్రశ్నించారు. జేపీసీ వేయకుండా ఆదానీ విషయంలో ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా, తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయటం పెద్ద కుట్రని ఆయన ఆరోపించారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలను వక్రీకరించి తప్పుడు నిర్ణయం తీసుకున్న బిజెపిని త్వరలోనే దేశ ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. నీరవ్ మోడీ ,లలిత మోడీ, నరేంద్ర మోడీ నిజంగా దొంగలని ప్రొఫెసర్ రాజు గౌడ నొక్కి చెప్పారు. గౌతమ్ అధానీ స్కాముల గురించి అడిగితే రాహుల్ గాంధీ పై వేటువేయటం ప్రజాస్వామ్యాన్ని కించపరచడమేనని అన్నారు. సెబీ మరియు ఇతర సంస్థలను మోసపూరిత దారిలో అతి పెద్ద దోపిడీకి పథకం వేసి దేశ ఆర్థిక వ్యవస్థను చిన్న బిన్నం చేశారని ఆరోపించారు.ఆదాని, అంబానీలను తనతో పాటు ఫ్రాన్స్ కి తీసుకు వెళ్లిన మోడీ నిజాలను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షులు నరహరిశెట్టి నరసరావు, నిర్వాహక అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, వి గురునాథం, తాంతియా కుమారి, మేడ సురేష్, మీసాలు రాజేశ్వర రావు, ఖాజా మొహిద్దీన్, కొలనుకొండ శివాజీ, కొరివి వినయ్ కుమార్, డాక్టర్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు

ప్రజా తపన
prajathapana.com
News that matters

## తండ్రీ, కుమారుల మృతదేహాలు లభ్యం

**అనంతపురం**

అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని చెరువులో మూడు మృతదేహాలు లభ్యం అయ్యాయి. మృతులు అనంతపురం నగరానికి చెందిన వ్యక్తులు గా గుర్తించారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు గా పోలీసుల అనుమానిస్తున్నారు. ఈ నెల 28న భార్యతో గొడవపడి మహమ్మద్ రఫీ( 35),కుమారులు ఇమ్రాన్(9),సోహైల్ ( 6) ఇద్దరు కుమారులతో కలసి బయటకు వెళ్లిపోయాడు. గురువారం ఉదయం ఈ రోజు బుక్కరాయ సముద్రం చెరువులో మృతదేహాలు లభ్యం అయ్యాయి. అనంతపురం త్రీ టౌన్ పోలీసులు మిస్సింగ్ గా కేసు నమోదు చేసారు. మహమ్మద్ రఫీ బేల్దారి పనిచేస్తున్నాడు.

## వైన్ షాపు ఉద్యోగి దారుణ హత్య

**కర్నూలు**

కర్నూలు జిల్లా కౌతాళం మండలం హల్వి గ్రామంలో బుధువారం రాత్రి సమయంలో దారుణ హత్య జరిగింది. మృతుడు వైన్ షాప్ లో సూపర్వైజర్ గా పని చేస్తున్న హుస్సేన్ భాష . గుర్తుతెలియని వ్యక్తులు బైక్ మీద వచ్చి విచక్షణారహితంగా కత్తులతోఅయనను నరికారు. చికిత్స నిమిత్తం ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపిన వైద్యులు తెలిపారు.

## కేటీఆర్ ను ప్రశ్నిస్తూ పోస్టర్లు

**హైదరాబాద్**




హైదరాబాద్ ఉప్పల్ బి.జె.పి, బి.ఆర్.ఎస్ పార్టీ మధ్య అభివృద్ధి విషయంలో పోస్టల్ వార్ నడుస్తోంది. మొన్న ఉప్పల్ నుంచి నారపల్లి చేపట్టిన బ్రిడ్జి పనులు జాప్యం జరుగుతుందని మోడీకి వ్యతిరేకంగా ఫ్లెక్సీలు వెలిశాయి. ఈ రోజు ఓ పేపర్లో వచ్చిన ఆర్టికల్ రాష్ట్ర ప్రభుత్వం చర్యల వలన అంబర్పేట్, ఉప్పల్ ఫ్లై ఓవర్ పనులు నత్తనడక నడుస్తున్నాయని పోస్టల్ వెలిశాయి. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు కావాల్సిన అభివృద్ధి పనులు చేయాలని, ఇలా పోస్టల్ వార్ కు దిగడం ఏమిటి అని ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనులు వేగవంతం చేసి ఫ్లై ఓవర్లు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో సిఐకి గాయాలు

**నెల్లూరు**




నాయుడుపేట అర్బన్ సీఐ ప్రభాకర్ రావు వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొంది. ఘటనలో అయన స్వాల్ప గాయలతో తప్పించు కున్నారు. నాయుడు పేట మండలం పండ్లూరు స్టీల్ పరిశ్రమ వద్ద పోలీసు జీపును ట్రాక్టర్ ట్రాలీ ఢీ కొట్టింది. ప్రమాదంలో జీపు నుజ్జు నుజ్జయింది. గాయపడిన సిఐ ప్రభాకర్ రావు, డ్రైవర్ భాస్కర్, కానిస్టేబుల్ చిరంజీవి, హోమ్ గార్డ్ వెంకీలను చికిత్స నిమిత్తం ప్రవేటు ఆసుపత్రికి తరలించారు

## ఆలయంలో అగ్ని ప్రమాదం..భక్తులు క్షేమం

**తణుకు**

పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం దువ్వ గ్రామంలో శ్రీరామనవమి వేడుకల్లో అపశృతి జరిగింది. వేణుగోపాల స్వామి ఆలయం ప్రాంగణంలో శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకొని ఏర్పాటు చేసిన తాటాకు పందిళ్ళు అగ్నికి అహుతయ్యాయి.షార్ట్ సర్క్యూట్ కారణంగా పందిళ్లు పూర్తిగా అగ్నికి అహుతైయాయి. మంటలు రేగగానే భక్తులు ఆలయం నుంచి బయటికి పరుగులు తీసారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోక పోవటంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు.

## శారదాపీఠంలో శ్రీరామనవమి వేడుకలు

**విశాఖ**



శ్రీ శారదాపీఠంలో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం కమనీయంగా సాగింది. పీఠాధి పతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు వేడుకల్లో పాల్గొన్నారు. భక్తులతో కలిసి కళ్యాణ ఘట్టాన్ని తిలకించారు. అనంతరం స్వరూపానందేంద్ర స్వామి సీతారాములకు విశేష పూజలు చేసారు. రాజోపచారాలు నిర్వహించి మహా మంగళ హారతులిచ్చారు. కళ్యాణానంతరం భక్తులకు పానకం అందజేసారు.

# యాదాద్రీశుడికి కాసుల పంట

**నల్గొండ:**

తెలంగాణలో తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన యాదాద్రి ఆలయ పునరుద్ధరణ తర్వాత చాలా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. కేవలం అభివృద్ధిలోనే కాదు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకునే భక్తుల సంఖ్యతో పాటు, హుండీ ఆదాయం సైతం ఘననీయంగా పెరుగింది. 2022 23లో ఆలయం వార్షిక ఆదాయం రూ. 169కోట్లకు చేరుకోవడం చెప్పుకోదగిన విషయం. 2014లో రాష్ట్రం ఆవిర్భవించగా.. ఆ సమయంలో ఇది రూ. 61లక్షలు ఉండగా.. ఇప్పుడు ఏకంగా మూడు రెట్టు పెరిగి రికార్డు సృష్టించింది. దర్శన టికెట్లు, నిత్య పూజలు, లడ్డూలు, విరాళాలు, హుండీ సేకరణ, కళ్యాణోత్సవాలు, ఫిక్స్ డ్ డిపాజిట్లు వంటి వాటి ద్వారా రోజూ వారి ఆలయం ఆదాయంలో భారీ పెరుగుదల కనిపిస్తోంది.రోజురోజుకూ యాదాద్రి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుండడం చూడముచ్చటగా ఉందని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గీత ఆనందం వ్యక్తం చేశారు. ఊహించిన దాని కంటే ఎక్కువ సంఖ్యలో రావడం ఆనందాన్నిస్తోందని తెలిపారు. 2021-22లో ఆలయానికి ఏడాదికి దాదాపు73లక్షల మంది వచ్చేవారని, ఆలయ పునరుద్దరణ తర్వాత అనేక సౌకర్యాలు కల్పించడంతో అది 86లక్షలకు చేరుకుందని చెప్పారు. ఇక ఆలయ ప్రాంగణాన్ని పునరుద్ధరించానికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ. 1200కోట్లు వెచ్చించింది. నల్ల రాతి శిల్పాలు, బంగారు పూతతో కూడిన గోపురాలు, ఇతర అలంకరణతో పాటు బాహుబలి తలుపులు, భక్తుల కోసం వెయిటింగ్ హాల్స్, లడ్డూ కౌంటర్లు, రోజూ ఆలయానికి 12వేల నుంచి 15వరకు వచ్చే యాత్రికుల అన్న ప్రసాదం కోసం రెండు భోజనశాలలతో పాటు విస్తృతమైన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. యాదాద్రికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. మామూలు రోజుల్లో 5వేల వరకు యాత్రికులు ఆలయాన్ని సందర్శిస్తున్నారని, వారాంతాల్లో అయితే అది 40వేల వరకు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. పండుగలు లాంటి ప్రత్యేక సందర్భాల్లో 50వేలు దాటొచ్చని అంటున్నారు. ఇక హైదరాబాద్ కు కేవలం 60 కిలో మీటర్ల దూరంలో ఉన్న యాదాద్రి పుణ్యక్షేత్రం చాలా మంది యాత్రికులకు వారాంతపు విహార యాత్రగా మారింది. దీన్ని బట్టి చూస్తే రానున్న రోజుల్లో ఆలయానికి వచ్చే వారి సంఖ్యతో పాటు, వార్షిక ఆదాయం సైతం భారీగా పెరుగుతుందని అధికారులు విశ్వసిస్తున్నారు.

# కబ్జాదారులుకు హెచ్ఎండీఏ షాక్

**హైదరాబాద్:**

హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో భూ అక్రమణలపై ప్రత్యేక దృష్టిసారించింది హెచ్ ఎండిఎ. యుద్ద ప్రాతిపదికన ఆక్రమణలు ఖాళీ చేయించే పనులు వేగవంతం చేసింది . తాజాగా ఆపరేషన్ శంషాబాద్ పేరుతో ఆక్రమణలు తొలించారు అధికారులు. తప్పుడు భూ రికార్డు సృష్టించిన ప్రభుత్వ భూములను ఆక్రమించే ప్రయత్నం చేసిన అక్రమార్కులకు హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ తనదైన స్టైల్ లో షాకిచ్చింది. అక్రమణలు వదిలేది లేదంటూ కూల్చివేతలతో వార్నింగ్ ఇస్తోంది .శంషాబాద్ మున్సి పాలిటీ పరిధిలో హెచ్ఎండిఏకు ఉన్న 181 ఎకరాల భూముల్లో దాదాపు 50 ఎకరాల భూమిని కబ్జా చేసేందుకు గత కొన్ని రోజులుగా స్దానికంగా కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారు. సంబంధంలేని సర్వే నెంబర్ల ను సాకుగా చూపించి హెచ్ఎండిఏ ఆధీనంలో ఉన్న భూముల్లో పొజిషన్ కోసం ప్రయత్నించారు. మరో అడుగు ముందుకేసిన ఆక్రమణదారులు హెఎండిఏ భూముల్లో అక్రమంగా కొన్ని నిర్మాణాలను కూడా చేపట్టారు. ఈ ఆక్రమణలను సీరియస్ గా తీసుకున్న హెచ్ఎండిఏ ఉన్నతాధికారులు భూ రికార్డులను పరిశీలించి, చట్టపరమైన అంశాలను పరిగణలోకి తీసుకొని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సహకారంతో ఆపరేషన్ శంషాబాద్ విజయవంతం చేశారు. నిబంధనలకు విరుద్దంగా ఆక్రమణలకు పాల్పడ్డ స్దలాల్లో నిర్మాణాలను క్రేన్ ల సహాయంతో కూల్చేశారు. ఈ ఆపరేషన్ లో దాదాపు వంద మంది హెచ్ ఎండిఏ సిబ్బంది , ఎన్ ఫోర్స్ మెంట్ టీమ్, సైబరాబాద్ పోలీసులు పాల్గొన్నారు. ఆపరేషన్న శంషాబాద్ లో భాగంగా పక్కా ప్రణాళికతో ముందుగా శంషాబాద్ ప్రాంతానికి చేరుకున్న హెచ్ఎండిఏ యంత్రాంగం రహదారులను బ్లాక్ చే?సారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఏకతాటిగా ఆక్రమణలను కూల్చివేశారు. వాస్తవానికి శంషాబాద్ లోని 181 ఎకరాల భూములను హెచ్ఎండిఏ 1990 సంవత్సరంలో అప్పటి అవసరాల కోసం ట్రక్ టెర్మినల్ పార్క్ ఏర్పాటు కోసం ల్యాండ్ ఎక్విజేషన్ కింద హెచ్ఎండిఏకు కేటాయించింది. శంషాబాద్ లోని ఈ భూములపై హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) కు సర్వహక్కులు ఉంటాయి. ఆ భూము లను పరిశీలించగా ఆక్రమలు వేగంగా జరుగుతున్నట్లు గుర్తించారు అధి కారులు. ఇక్కడి భూముల్లోని దాదాపు 20 ఎకరాల్లో హెచ్ఎండిఏ నర్సరీని అభివృద్ధి చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హెచ్ఎండిఏకు సంబంధించిన 181 ఎకరాల్లో రెండు ఎకరాల భూమిని స్దానిక ప్రజల అవసరాల కోసం వెజ్, నాన్ వెజ్ మార్కెట్ కు కేటాయించారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మున్సిపాలిటీలను ఏర్పాటు చేసిన నేపథ్యంలో శంషాబాద్ మున్సిపల్ ఆఫీసు నిర్మాణం కోసం హెచ్ఎండిఏ కు సంబంధించిన ఈ భూముల నుంచి ముప్పై గుంటల భూమిని కేటాయించారు. ఆపరేషన్ శంషాబాద్ విజయవంతమైన చేసిన హెచ్ఎండిఏ అధికారులు ఆ భూముల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాట్లు చేసి మరోసారి ఇలా ఆక్రమణలకు అవకాశం లేకుండా చర్యలు చేపట్టారు.

# అనారోగ్యానికి గురైన సీనియర్ నటుడు శరత్ బాబు

**హైదరాబాద్**

సీనియర్ నటుడు శరత్ బాబు అనారోగ్యానికి గురైనట్లుగా తెలుస్తుంది. ఆయనకు ఏమైందనే దానిపై ఇంకా ఎటువంటి విషయం తెలియరాలేదు కానీ.. ప్రస్తుతానికైతే ఆయన హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నట్లుగా కోలీవుడ్ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి. క్యారెక్టర్ ఆర్టిస్ట్ కరాటే కల్యాణి కూడా తన ఫేస్‌బుక్ అకౌంట్ వేదికగా శరత్ బాబు త్వరగా కోలుకోవాలంటే ఓ పోస్ట్ చేయడంతో.. శరత్ బాబుకు అసేమైంది? అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.నటుడు శరత్ బాబు దాదాపు 2000కి పైగా సినిమాలలో నటించారు. ఇప్పటికీ నటిస్తూనే ఉన్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'వకీల్ సాబ్' చిత్రంలో ఆయన ఓ కీలక పాత్రలో కనిపించిన విషయం తెలిసిందే. ఇప్పుడు జనానికి నీ అవసరం ఉంది అంటూ ఆయన చెప్పిన డైలాగ్‌కు థియేటర్స్ దద్దరిల్లాయి. ఇదే కాకుండా.. తన వరకు వచ్చిన పాత్రలను ఆయన మిస్ కాకుండా చేస్తూనే ఉన్నారు. అలాంటిది.. సడెన్‌గా ఆయనని హాస్పిటల్‌లో చేర్చారని, ఆయనని పరామర్శించేందుకు ప్రముఖులెందరో వెళుతున్నట్లుగా కోలీవుడ్ మీడియా రాసుకొస్తుంది. "నాకు ఇష్టమైన హీరో.. అప్పట్లో అమ్మాయిల కలల రాకుమారుడు శరత్ బాబు కోలుకోవాలని మనం స్వామిని వేడుకుందాం.. శ్రీరామరక్ష" అంటూ కరాటే కల్యాణి తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో తెలిపింది. దీంతో అసలు ఆయనకు ఏమైంది? చాలా మంచి నటుడు. ఆయన త్వరగా కోలుకోవాలని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇక కరాటే కల్యాణి పోస్ట్‌కు ఒక నెటిజన్ కామెంట్ చేస్తూ.. 'మీరు ఎవరిని కోలుకోవాలని ప్రార్థిస్తే వాళ్లు టపా అంటున్నారు.. నీకో దండం ఏ రక్షలు పని చేయవు గానీ.. ఇలా పోస్ట్ పెట్టకు.' అని రాసుకొచ్చారు. దీనికి ఆమె కౌంటర్ ఇస్తూ.. 'నీకు ఇలా అర్థం అయింది కదా నువ్వు కొలుకో.. దరగా.. మానసికంగా నువ్వు బాగాలేవు..' అని సమాధానమిచ్చింది. ప్రస్తుతం ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# వరుస పేలుళ్ల కుట్ర నిందితులపై ఛార్జీషీట్ దాఖలు

**హైదరాబాద్**

2022వ సంవత్సరం దసరా పర్వదినం రోజు హైదరాబాద్ లో వరుస పేలుళ్లకు పాల్పడాలని ఉగ్ర కుట్రకు పథకం వేసిన నిందితులపై ఎన్ఐఏ ఛార్జీషీటు దాఖలు చేసింది. ఈ కేసులో అరెస్ట్ అయిన ముగ్గురు నిందితులు మహ్మద్ అబ్దుల్ వాజిద్ అలియాస్ జాహెద్, సమీయుద్దీన్ అలియాస్ సమీ, మాజ్ హసన్ ఫరూఖ్ అలియాస్ మాజ్.. పాకిస్థాన్ కు చెందిన లష్కరేకే చెందిన సిద్దిఖ్ బిన్ ఉస్మాన్ అలియాస్ అబూ హంజాలా, అబ్దుల్ మాజిద్ అలియాస్ చోటు ఇతర నేతలు, నిర్వాహకులతోనూ వీరికి సంబంధాలు ఉన్నాయని స్పష్టం చేసింది. వీరంతా కలిసి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఉన్న రద్దీ ప్రాంతాల్లో పేలుళ్లతో విధ్వంసం సృష్టించాలని ప్లాన్ చేసినట్లు ప్రస్తావించింది. గతేడాది దసరా రోజున ఉగ్రకుట్ర పథకాన్ని హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు భగ్నం చేశారు. ఈ ఏడాది జనవరిలో కేసు ఎన్ఐఏకు బదిలీ అయింది. ఈ మేరకు దర్యాప్తు మొలు పెట్టిన సంస్థ బుధవారం నాంపల్లిలోని ఎన్ఐఏ న్యాయస్థానంలో అభియోగపత్రాన్ని దాఖలు చేసింది. అలాగే నిందితులు జాహెద్, సమీ, మాజ్ లు లష్కరే తోయిబాతో సంబంధాలు ఏర్పరుచుకున్నారని ఎన్ఐఏ తెలిపింది. అలాగే లష్కరే నేతలు ఫర్హతుల్లా ఘోరీ, సిద్దిఖ్ బిన్ ఉస్మాన్, అబ్దుల్ మాజిద్ లు పాకిస్థానీలు, ఘోరీ తన కుట్ర కోసం అంతర్జాలం ద్వారా జాహెద్ ను నిమమించి హవాలా ద్వారా నిధులు పంపాడు. లష్కరేలో మరింత మందిని నియమించి ఉగ్రవాద కార్యకలాపాలు వేగవంతం చేయాలని ఆదేశించాడు. దీని ప్రకారం... సమీ, మాజ్, మహ్మద కలీమ్ లను లష్కరే కోసం పని చేసేలా ఉసిగొల్పాడు. పేలుళ్ల కుట్రలో భాగంగా హైదరాబాద్ - నాగ్ పూర్ జాతీయ రహదారిలోని మనోహరాబాద్ గ్రామ సమీపంలో సెప్టెంబర్ 28వ తేదీన డెడ్ డ్రాప్ విధానంలో నాలుగు హ్యాండ్ గ్రనేడ్లను ఉంచారు.సమీ ద్వారా హ్యాండ్ గ్రనేడ్లను జాహెద్ తెప్పించుకున్నాడు. వాటిని సమీ, మాజ్ లకు చెరొకటి ఇచ్చాడు. లష్కరే నేతల సూచనల ప్రకారం... దసరా రోజున భారీ ఎత్తున జనం గుమిగూడే ప్రాంతాల్లో వాటిని విసరాలని ఇద్దరికీ చెప్పాడు. ఈ కుట్రపై సమాచారం అందుకున్న హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు కుట్రను భగ్నం చేశారు. నిందితుల ఇళ్ల నుంచి నాలుగు గ్రనేడ్లు, జాహెద్ నుంచి రూ. 20 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారని ఎన్ఐఏ ఛార్జిషీటులో వెల్లడించింది.

## వేధిస్తున్నాడని పొడిచి చంపేసింది

**ములుగు**



ములుగు జిల్లా ఏటూరునాగారం ఏర్రలవాడ లో యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. తనను వేధిస్తున్నాడని రామటెంకి శ్రీను ను యువతి జాడి సంగీత కత్తితో పొడిచి హత్య చేసింది. హత్య అనంతరం పోలీస్ స్టేషన్ కు వెళ్ళి లొంగిపోయింది. శ్రీను, సంగీత ఇద్దరూ దగ్గరి బంధువులు. వీరిదంతా కూలీ పనితో జీవనం సాగించే కుటుంబాలు. మద్యంమత్తులో సంగీతను వేధించడంతో చేతులు కట్టేసి కత్తితో పొడిచేసింది.

## ఘనంగా శ్రీరామనవమి శోభాయాత్ర

**భైంసా**

నిర్మల్ జిల్లా భైంసాలో శ్రీరామనవమి శోభయాత్రను ఘనంగా జరిగింది. భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ శోభాయాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపి జిల్లా అద్యక్షురాలు రమాదేవి, మోహన్ రావు పటేల్, రామారావు పటేల్ , హిందువాహిని, ఆరెసెస్ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గోన్నారు. శ్రీరాముని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభయాత్ర ప్రారంభించారు. శోభయాత్రలో భక్తులు పెద్దయెత్తున పాల్గొన్నారు. నగర ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర కొనసాగింది.

## సీతారాంబాగ్ నవమి ఉత్సవాలు

**హైదరాబాద్**

నగరంలో అత్యంత పురతనమైన 450 సంవత్సరాల చరిత్ర కలిగిన గోషామహల్ సీతారాంబాగ్ దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా వేలాది మంది భక్తుల సమక్షంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం జరిగింది. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం సందర్భంగా కాశీకి చెందిన ప్రసిద్ధ స్వామిజీ శ్రీ అదిజగత్ గురు శంకరాచార్య పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను సమర్పించారు.వేలమంది భక్తుల నడుమ సీతారామచంద్రస్వామి కళ్యాణం జరగడం చాలా ఆనందకరమైన విషయమని ప్రతి ఒక్కరూ ఆలయాన్ని దర్శించుకుని సీతారామచంద్రస్వామి ఆశీస్సులు తీసుకోవాలని స్వామిజీ తెలిపారు.

## నా కొడుకెక్కడ

**గన్నవరం**

నా కుమారుడు ని పోలీసులు తీసుకుని వెళ్లి 24 గంటలు దాటినా ఇంత వరకు అతని వివరాలు పోలీసులు తెలియ చెప్పటం లేదు .. వెంటనే నా కుమారుడి ఆచూకీ తెలియ చెయ్యండి అని ఓ తల్లి వేడుకోంటోంది. వివరాలు లోకి వెళ్తే కృష్ణ జిల్లా గన్నవరం నియోజకవర్గం గన్నవరం టౌన్ కి చెందిన పొందూరు అంజాన్ ను 29 03 2023 తేదీ ఉదయం 8 గంటలు సమయం లో 6 గంటల సమయంలో దాదాపు 10 మంది పోలీసులు పొందూరు అంజాన్ ఇంటికి వచ్చి ఇంట్లో ఉన్న వస్తువులను అన్ని చెక్ చేసి , అంజాన్ ని 2 ల్యాప్ టాప్ లు , 3 ఫోన్లు పోలీసు స్టేషన్ కి తీసుకొని వెళ్లారు. గన్నవరం పోలీస్ స్టేషన్ అక్కడ నుంచి ఉంగుటూరు పోలీస్ స్టేషన్ కి తీసుకుని వెళ్లి తరవాత ఏమి చేసారో తెలియటం లేదని ఆమె అన్నారు.

బుధవారం రాత్రి పంపించి వేస్తాం అని చెప్పి ఇంతవరకు అతని ఆచూకీ చెప్పటం లేదు అని పొందూరు అంజాన్ తల్లి రత్న కుమారి ఆవేదన వ్యక్తం చేసారు. వెంటనే తన కుమారుడి ఆచూకీ చెప్పాలి అని లేదా న్యాయస్థానం లో ప్రవేశ పెట్టాలి అని ఆమె కోరుతున్నారు

## కొత్తగా మరో ముగ్గురు మంత్రులు

**అమరావతి**

మంత్రివర్గంలోకి మరో ముగ్గురు ఎమ్మెల్యేలు రానున్నట్లు సమాచారం. ఒకటి రెండు రోజుల్లో కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం వుండబోతుందని వైకాపా పార్టీల సమాచారం. మరోసారి కేబినెట్ లోకి కొడాలి నాని, బాలినేని శ్రీనివాస రెడ్డి నానున్నారు. వీరిద్దరితో పాటు ప్రసన్నకుమార్ రెడ్డికి మంత్రిగా అవకాశం వుండవచ్చు. కేబినెట్ లో మరికొన్ని మార్పులపై సీఎంవో కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కేబినెట్లో మార్పులకు వైకాపా శ్రీకారం చుట్టింది.

## వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**తుగ్గలి**

శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రమైన తుగ్గలిలోని సీతారాముల దేవస్థానం నందు గురువారం రోజున మధ్యాహ్నం వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.సీతారాముల కళ్యాణం అనంతరం భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించి తమ మొక్కులను తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వీరశైవ లింగాయత్ సంఘం సభ్యులు అన్ని వసతులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సంఘం సభ్యులు,రాముని సేవకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# రేషన్ బియ్యం మాయాజాలం

**అనంతపురం:**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో మొత్తం 12.21 లక్షల రేషన్ కార్డులు, మూడు వేల చౌకధర దుకాణాలు ఉన్నాయి. నల్లమాడ మండలంలోని ఓ మిల్లులో అక్రమంగా తరలించిన రేషన్ బియ్యాన్ని నిల్వ చేస్తున్నారు. ఇప్పటికే అక్కడ పలుమార్లు బియ్యం పట్టుబడింది. మిల్లు యజమానిపై నల్లమాడ, ఓడీసీ, అమడగూరు, బాగేపల్లి పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. వీరికి రాజకీయ పలుకుబడి ఉండటంతో చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనకాడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. సదరు మిల్లులో నిల్వ చేసిన బియ్యాన్ని రాత్రి వేళలో కర్ణాటకకు తరలిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. రాయదుర్గం నియోజకవర్గంలో ఓ ప్రజాప్రతినిధి కుటుంబ సభ్యురాలి అండతో బియ్యం అక్రమ రవాణా సాగుతున్నట్లు ప్రచారంలో ఉంది. ఈ నియోజకవర్గానికి ఆనుకొని కర్ణాటక సరిహద్దుగా ఉండడంతో ఈ తంతు నిరంతరాయంగా కొనసాగుతున్నట్లు సమాచారం. కర్ణాటకకు చెందిన కొంతమంది వ్యాపారులు ఆమెకు నెలనెలా మామూళ్లు చెల్లిస్తున్నట్లు తెలిసింది. ఇక బొమ్మనహాళ్, కణేకల్లు, గుమ్మఘట్ట, డి. హీరేహాళ్ మండలాల నుంచి రేషన్ బియ్యాన్ని ఆటోల్లో రాయదుర్గం సమీపంలో నిల్వ చేస్తున్నారు. అక్కడి నుంచి రాత్రి వేళ లారీల ద్వారా బళ్లారిలోని మిల్లులకు తరలిస్తున్నారు. ఫిబ్రవరి నెల 11న డి.హీరేహాళ్ మండలం జాజరకల్ టోల్ ప్లాజా వద్ద 150 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నారు. అనంతపురం సాయినగర్ లోని ఓ డీలర్ ప్రతికార్డుపై బియ్యం తక్కువ తూకం వేసి ఇస్తున్నట్లు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. దాని గురించి ఎవరైనా ప్రశ్నిస్తే దిక్కున్నచోట చెప్పుకోండి అంటూ దౌర్జన్యం చేస్తున్నారని వాపోతున్నారు. ఇతనికి స్థానిక వైసీపీ నాయకుల అండదండలు ఉండడంతో రెచ్చిపోతున్నట్లు తెలుస్తోంది. ఇలా పేదల నుంచి నొక్కేసిన బియ్యాన్ని కేజీ రూ.20 చొప్పున వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ప్రతి నెలా రూ.50 వేలు జేబులో ఇలా అక్రమ దందా చేస్తున్నట్లు సమాచారం.కొందరు డీలర్లు లబ్ధిదారులకు బియ్యం బదులు నగదు ఇస్తున్నారు. మరి కొందరు ప్రతి కార్డుపై కేజీ నుంచి రెండు కేజీల బియ్యాన్ని కాజేస్తున్నారు. మరోవైపు ప్రతి నెలా పంపిణీ ప్రక్రియ ముగిసిన వెంటనే లబ్ధిదారుల వద్దకు వ్యాపారుల ఆటోలు వెళ్తున్నాయి. ప్రతి నెలా 15 వరకు రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్నారు. కేజీకి రూ.10 వరకు ఇస్తున్నారు. ఆటోల ద్వారా సేకరించిన బియ్యాన్ని ఓ ప్రాంతంలో నిల్వ చేసి అక్కడి నుంచి లారీల్లో కర్ణాటకకు తరలిస్తున్నారు. ఒక్కలారీలో బియ్యం తరలిస్తే అన్ని ఖర్చులు పోను వ్యాపారికి రూ.50 వేలు మిగులుతోంది. ఇలా ఉమ్మడి జిల్లాలో రోజుకు రూ. కోటి మేర లావాదేవీలు జరుగుతున్నాయి.ఉమ్మడి జిల్లాలో సేకరిస్తున్న బియ్యాన్ని కర్ణాటకలోని తుముకూరు తరలిస్తున్నారు. ఉరవకొండ, రాయదుర్గం ప్రాంతాల నుంచి బళ్లారికి కొంతమేర తీసుకెళ్తున్నారు. తుముకూరులో పెద్ద ఎత్తున రైస్ మిల్లులు ఉండటం.. సన్న బియ్యం గా మార్చే యంత్రాలు అందుబాటులో ఉండటంతో యథేచ్ఛగా దందా సాగిస్తున్నారు. అక్కడి వ్యాపారులకు కేజీ రూ.25 చొప్పున విక్రయిస్తున్నారు. సన్న బియ్యంగా మార్చి ఆకర్షణీయమైన బస్తాల్లో నింపి.. హిందూపురం, అనంతపురం, గుంతకల్లు పట్టణాల్లో కొందరు వ్యాపారులకు విక్రయిస్తున్నారు. మడకశిర, రొళ్ల, అగళి, హిందూపురం ప్రాంతాల నుంచి కొందరు పెద్ద మొత్తంలో రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్నారు. పావగడలోని మిల్లుల్లో వాటిని సన్నబియ్యంగా మారుస్తున్నారు. ఆకర్షణీయమైన బియ్యాన్ని తిరిగి బస్తాల్లో నింపి అనంతపురం పంపిస్తున్నారు. ఫిబ్రవరిలో మడకశిరలోని మధుగిరి మార్గంలో అక్రమంగా తరలిస్తున్న 165 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు.

# కన్నడలో పొత్తా.. పోటీనా

**బెంగళూరు:**

తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్పు చేసినప్పుడు సీఎం కేసీఆర్ చేసిన ప్రకటనలో కీలక అంశం ... బీఆర్ఎస్ మొదటి టార్గెట్‌ను కర్ణాటకగా ప్రకటించడం. బీఆర్ఎస్ గా మారిన తర్వాత తొలిపోటీ కన్నడ గడ్డ నుంచి ఉంటుందని కేసీఆర్ కార్యవర్గ సమావేశంలో తెలిపారు. హైదరాబాద్ ? కర్నాటక జిల్లాల్లో జేడీఎస్ తో కలిసి పోటీ చేయనున్నట్లుగా తెలిపారు. కర్నాటక రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో బీఆర్ఎస్ పోటీ చేయనుందని.. . గుల్బర్గా నుంచి బీదర్ వరకు పోటీకి ఏర్పాట్లు చేసుకుంటున్నట్లుగాచెప్పారు. కానీ తర్వాత సైలెంట్ అయిపోయారు.మహారాష్ట్రలో బీఆర్ఎస్ పార్టీ వడివడిగా అడుగులు వేస్తోంది. పార్టీ విస్తరించేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోంది. రెండు బహిరంగసభలు ఏర్పాటు చేశారు. రెండింటికీ కేసీఆర్ హాజరయ్యారు. పలువురు నేతల్ని చేర్చుకుంటున్నారు. అక్కడ జిల్లా పరిషత్ ఎన్నికలు జరగబోతున్నాయని గెలిచి చూపిస్తామని అంటున్నారు. దీనికి సరిహద్దు ప్రాంతాల బీఆర్ఎస్ నేతలు మాత్రమే కాకుండా ... తమ వంతు ప్రయత్నం చేస్తున్నారు. కానీ కర్ణాటక ఎన్నికలపై మాత్రం ఇంత వరకూ ఎలాంటి ఆలోచనలు చేయలేదు. ఇప్పుడు కర్ణాటక ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది. కానీ కర్ణాటక ఎన్నికల్లో బీఆర్ఎస్ పాత్రేమిటన్నది స్పష్టత రాలేదు. ఏపీ, ఒడిషా లాంటి రాష్ట్రాలకు బీఆర్ఎస్ శాఖల అధ్యక్షుల్ని ఖరారు చేశారు కానీ కర్ణాటక విషయంలో మాత్రం సైలెంట్ గా ఉన్నారు. ఎవరినైనా చేర్చుకునే ప్రయత్నాలు కూడా చేయలేదు. దేవేగౌడ పార్టీ జేడీఎస్ తో పొత్తులు కన్ఫర్మ్ అయ్యాయని.. ఆ పార్టీతో కలిసి పోటీ చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతి అడుగులోనూ కుమారస్వామి కనిపించారు. హైదరాబాద్ తెలంగాణగా ప్రసిద్ధి చెందిన ప్రాంతంలో ముఖ్యంగా తెలుగువారున్న చోట్ల బీఆర్ఎస్ పోటీ చేస్తుందని మిగతా చోట్ల జేడీఎస్‌కు మద్దతు ఇస్తుందన్నారు. మొదట్లో బీఆర్ఎస్ కార్యక్రమాలకు పిలిచినప్పుడల్లా వచ్చిన కుమారస్వామి తర్వాత ముఖం చాటేస్తున్నారు. హైదరాబాద్ వైపు రావడం లేదు. బీఆర్ఎస్‌తో పని లేనట్లుగా రాజకీయం చేసుకుంటున్నారు. అభ్యర్థులను కూడా ప్రకటించుకుంటున్నారు. కారణం ఏదైనా కుమారస్వామి మొత్తంగా బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ మద్దతును పెద్దగా పరిగణనలోకి తీసుకోవడం లేదు. జేడీఎస్ సపోర్టుగా కర్ణాటకలో అడుగుపెడదామనుకున్న బీఆర్ఎస్ చీఫ్ కు పరిస్థితులు కలిసి రావడం లేదు. అయితే కుమారస్వామి మాత్రం కేసీఆర్ పై వ్యతిరేక ప్రకటనలు చేయడం లేదు. ఆయన మా మార్గదర్శి అని చెబుతున్నారు. కానీ ఎన్నికల పొత్తుల గురించి మాత్రం మాట్లాడటం లేదు... టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా మార్చాలనుకున్నప్పుడు ప్రతి సమావేశంలోనూ సినీ నటుడు ప్రకాష్ రాజ్ కనిపించేవారు. ఓ సారి ప్రశాంత్ కిషోర్ తోనూ సమావేశం అయ్యారు. ప్రకాష్ రాజ్ కన్నడిగుడు కావడం అక్కడ ఆయనకు .. రాజకీయంగానూ కొంత ఇమేజ్ ఉండటంతో బీఆర్ఎస్ తరపున ప్రకాష్ రాజ్ అక్కడ పార్టీని లీడ్ చేస్తారేమో అనుకున్నారు. అయితే అనూహ్యంగా ప్రకాష్ రాజ్ సైలెంట్ అయిపోయారు. దీంతో కర్ణాటకలో బీఆర్ఎస్ ఉనికి ప్రశ్నార్థమవుతోంది. పొరుగు రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకపోతే ఇక జాతీయ పార్టీ అర్థం ఏముంటుందన్న విమర్శలు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకూ బీఆర్ఎస్ ఎలాంటి అడుగులూ వేయలేదంటే ఇక కర్ణాటక ఇప్పుడు పరుగులు పెట్టినా ఏమీ చేయలేరని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. అయితే ఇదంతా కేసీఆర్ వ్యూహమని.. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని కేసీఆర్ ఎప్పుడూ అనకుకోలేదని.. జేడీఎస్‌కు మద్దతిస్తారని అటంటున్నారు. ఏదైనా కానీ వీలైనంత త్వరగా ప్రకటన చేయాలని బీఆర్ఎస్ క్యాడర్ కూడా కోరుకుంటున్నారు.

# రామనామా స్మరణతో మారుమోగిన ఆలయాలు

**భక్తుల కోలాహలం మధ్య రాములోరి... పెళ్లి వేడుకలు**

**"చిన్నగట్టు" ఆలయంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పూజలు**

**జగిత్యాల**



అంతా రామమయం.. జగమంతా రామమయం అన్న చందంగా జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ప్రముఖ ఆలయాల్లో శ్రీరామనవమి వేడుకలను భక్తి, శ్రద్ధలతో జరుకున్నారు.జగిత్యాల జిల్లాలో ప్రసిద్ధి గాంచిన కొండగట్టు ఆలయంతో పాటు ధర్మపురి,జగిత్యాల సమీపంలోని చిన్నగట్టు ఆంజనేయస్వామి ఆలయం,జిల్లాలోని జగిత్యాల విద్యానగర్, ధరూర్ క్యాంప్, మార్కండేయ ఆలయం, బుగ్గారం మండలం చందయ్యపల్లె హనుమాన్ ఆలయం, పెగడపల్లి, దొంతాపూర్, వెల్దుర్తి,లక్ష్మీపూర్, రాయికల్,బతికేపల్లి, కోరుట్ల తదితర ఆలయాల్లో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది.జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్, లక్ష్మీపూర్ క్రాస్ రోడ్డు వద్ద చిన్నగట్టుపై వెలిసిన ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చిట్ల అంజన్న- లత, ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ దిక్షా పరులు, వేలాదిమంది భక్తుల కోలాహలం మధ్య సీతారాముల కళ్యాణాన్ని వేద పండితులు నంబి విజయసారథి ప్రవేక్షణలో అర్చకులు శరత్ లు శాస్త్రోక్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం చిన్నగట్టు ఆంజనేయస్వామి ఆలయం నుండి అమ్మవారు,స్వామి వారల ఉత్సవమూర్థులను డప్పు చప్పుళ్లు, మేళా తాళాలమధ్య భక్తులు పల్లకిలో ఊరేగింపుగా అందంగా అలంకరించిన వేదికపై తీసుకొచ్చారు. భక్తుల జయ జయ ధ్వనాల మధ్య అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణం కన్నులపండువగా జరిగింది.చిన్న గట్టు ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ పక్షాన తలంబ్రాలు, స్వామి, సీతమ్మకు పట్టు వస్త్రాలు, పుస్తె, మట్టెలు చిట్ల అంజన్న – లత దంపతులు సమర్పించారు. వేద పండితులు సుమారు రెండు గంటలపాటు రాములోరి పెళ్లి తంతును జరిపించారు. భక్తుల రామనామస్మరణతో చిన్న గట్టు ప్రాంతం మారుమ్రోగింది.వేసవికాలం దృష్ట్యా గుట్టపైన భక్తులకోసం చలువ పందిల్లు వేయడంతో పాటు తాగునీటి వసతిని కల్పించారు. భక్తులు అధికసంఖ్యలో హాజరై రాములోరి కళ్యణన్ని తిలకించారు.రాత్రి స్వామివారి శోభయాత్రను అంజన్నదిక్షా స్వాములు, భక్తులు వైభవంగా నిర్వహించారు.కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి చిన్నగట్టు ఆలయంలో ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయగా అర్చకులు గోత్రనామాధులతో అర్చన చేసి ఆశీర్వాదీంచగా జీవన్ రెడ్డినీ ఆలయ కమిటి సన్మానించారు.కళ్యాణనికి హాజరైన భక్తులు ఆంజనేయస్వామిని దర్శించుకుని పూజలు చేశారు.భక్తులకు భోజనవసతి కల్పించారు.ఈ వేడుకల్లో స్థానిక సర్పంచ్, కౌన్సిలర్లు కూసరి అనిల్, చుక్క నవీన్, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్, జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవెందర్ రెడ్డి, బండారి నరేందర్, బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి, కొత్త మోహన్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, కొప్పెర వెంకట్ రెడ్డి, మామిడి రాజిరెడ్డి, చిట్ల శంకర్,మాజీ కౌన్సిలర్లు అల్లాల సరిత, పిప్పరి అనిత,టీ.రోహిత రెడ్డి, డాక్టర్.గురువారెడ్డి, డాక్టర్. మల్లారెడ్డి, చిట్ల రవీందర్, పిట్ట లింగారెడ్డి, మునిందర్ రెడ్డి,పుప్పాల అశోక్, పరీక్షిత్ రెడ్డి, నారాయణరెడ్డి, లింబాద్రి,కొక్కు గంగాధర్,జంగిలి చంద్రమౌళి, చిట్ల శ్రీనివాస్, చుట్టు ప్రకక్కల గ్రామాలనుండి వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

# దేశంలోనే పెద్ద అంబేద్కర్ విగ్రహం

**హైదరాబాద్:**

దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం హైదరాబాద్ నడిబొడ్డున ఆవిష్కరణకు సిద్ధమవుతోంది. ఇందుకోసం 425 మంది సిబ్బంది రేయింబళ్లు శ్రమిస్తున్నారు. అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఈ విగ్రహం ఆవిష్కరణ జరగబోతోంది. విగ్రహం ఎత్తు125 అడుగులుంటే, 36 ఎకరాల్లో అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటవుతోంది. విగ్రహం కోసం 791 టన్నుల స్టీల్ వాడుతున్నారు. 96 మెట్రిక్ టన్నుల ఇత్తడిని వినియోగిస్తున్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమున్నత శిఖరం తెలంగాణ రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున కొలువు దీరబోతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ స్మృతివనం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ట్యాంక్ బండ్ బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు పరిధిలో 36 ఎకరాల్లో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. ఇందులో 2 ఎకరాల విస్తీర్ణంలో అత్యద్భుతంగా కొనసాగుతున్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణం పనులు చివరి అంకానికి చేరుకున్నాయి. సీఎం కేసీఆర్ ఆదేశాల ప్రకారం మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎప్పటికప్పుడు పనులు దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నారు. 425 మంది సిబ్బంది రేయింబవళ్ళు నిర్మాణం పనుల్లో నిమగ్నం అయ్యారు.ప్రధాన విగ్రహంతోపాటు అక్కడ నిర్మిస్తున్న రాక్ గార్డెన్, ల్యాండ్ స్కేపింగ్, ప్లాంటేషన్, మెయిన్ ఎంట్రన్స్, వాటర్ ఫౌంటెయిన్, సాండ్ స్టోన్ వర్క్స్, జీఆర్సీ, గ్రానైట్ ఫ్లోరింగ్, లిఫ్ట్, విగ్రహం వద్దకు చేరుకొనే మెట్లదారి, ర్యాంప్, బిల్డింగ్ లోపల ఆడియో విజువల్ రూమ్, ఫాల్స్ సీలింగ్ తదితర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 125 అడుగుల ఎత్తుతో దేశంలోనే అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహం. ఇది తెలంగాణకే మణిహారంగా నిలుస్తుందని మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఏప్రిల్ 10కల్లా నిర్మాణ పనులన్నీ పూర్తిచేసే లక్ష్యంతో సిబ్బంది పనిచేస్తున్నారని ఆయన అన్నారు. విగ్రహం ఆవిష్కరణపై ఎలాంటి అపోహలు వద్దని మంత్రి కొప్పుల ఈశ్వర్ స్పష్టం చేశారు. సచివాలయం పనులను పరిశీలించిన సీఎం కేసీఆర్ పక్కనే నిర్మాణంలో వున్న డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అంబేద్కర్ విగ్రహం బేస్ లో నిర్మిస్తున్న విశాలమైన హాళ్లను ఆడియో విజువల్ ప్రదర్శనకోసం నిర్మిస్తున్న ఆడిటోరియం పనులు, బయట ఫౌంటేన్, లాండ్ స్కేపింగ్ తదితర పనుల పురోగతిని పరిశీలించారు. పనుల నాణ్యతలో ఏమాత్రం లోటు రావద్దని కేసీఆర్ స్పష్టం చేశారు. చారిత్రకంగా నిర్మితమౌతున్న విగ్రహం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. అనంతరం అమరవీరుల జ్యోతి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. మొదటి అంతస్తులో ఆడియో, వీడియో ప్రదర్శనల కోసం నిర్మిస్తున్న ఆడిటోరియం, లేజర్ షో, ర్యాంప్, సెల్లార్ పార్కింగ్ పనులను పరిశీలించారు. మరోవైపు పంజాగుట్ట సెంట్రల్ వద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎమ్మెల్యే దానం నాగేందర్ చొరవతో విగ్రహ ఏర్పాటు కోసం మంత్రి కేటీఆర్ అనుమతి ఇచ్చారు. ఏప్రిల్ 14న ఈ విగ్రహం ఆవిష్కరణ జరుగుతుంది. సెంట్రల్ వద్ద ఏర్పాట్లను ఎమ్మెల్యే దానం నాగేందర్ పరశీలించారు

# రమణీయం కమణీయం

**శ్రీ సీతారాముల కళ్యాణం**

**రంగ రంగ వైబోవంగ కల్యాణ**

**మహోత్సవం వేడుకలు**

**కౌతాళం**

రమణీయం కమణీయం గా శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం వేడుకలు అంగ రంగ వైభోవంగా జరిగింది. గురువారం శ్రీరామనవమి సందర్భంగా మండల పరిధిలో రాజనగర్ క్యాంపు శ్రీ సీతారామ ఆంజనేయ ఆలయంలో రాముని కళ్యాణ మహోత్సవ వేడుకలు గ్రామ పెద్దలు నిర్వహించారు .ఆలయానికి విద్యుత్ దీపాలు మావిడకులు, పచ్చతోరణాలు పూలమాలలు వేసి ఘనంగా అలంకరించారు. వేదపండితులు సాక్షిగా సీతారాముల కళ్యాణం జరిగింది వేంకటపతి మరియు సతిమణి ఆది దంపతులుగ సీతారాముల కళ్యాణము జరిపించారు. వేదపండితులు కళ్యాణ మండపంలో శ్రీ సీతారాముల వేద మంత్రాలతో కల్యాణ మహోత్సవం జరిపించారు.అనంతరం వేద పండితులు మాట్లాడుతూ రామనామం ఎంతో ఉత్తమమైనది ప్రతి రోజు రామ నామం జరిపిస్తే కష్టాలు వెడలి సుఖసంతోషాలతో ఉంటారని తండ్రి కి కొడుకు మీద ఉన్న ప్రేమ, కొడుక్కి తండ్రిమీద ఉన్న గౌరవమని, భర్తకు భార్య మీద ఉన్న బాధ్యత, భార్యకు భర్త మీద ఉన్న నమ్మకం మని, అన్నకు తమ్ముడు మీద ఉన్న విశ్వాసం, తమ్ముడికి అన్న మీద ఉన్న మమకారం మనిషిలోని బలం మరో మనిషిలోని స్వార్థం అండగా నిలిచిన మనుషులు అన్ని కలిపిన మనిషిని మనిషిగా బ్రతకడానికి అవసరమైన దే మన రామాయణం అని వివరించారు. గ్రామ ప్రజలు భక్తులు కళ్యాణ మహోత్సవం ఆనందంగా తిలకించి టెంకాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు నైవేద్యం, భోజన వసతులు కల్పించారు.

# పోలీస్ కమిషనర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం

**వరంగల్**

వరంగల్‌లో శ్రీరామ నవమిని పురస్కరించుకొని అందరు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవ వేడుకల్లో బిజీగా ఉంటే, వరంగల్ లోని బాలాజీనగర్ కు చెందిన నిరు పేదలు వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ వైభోగం జరిగే వేళనే వరంగల్ పోలీస్ బాస్ ఫ్లెక్సీ వద్ద దేవుడికి చేసినట్టే పూజలు చేసి, పాలాభిషేకం చేసి, భక్తి శ్రద్ధలను చాటుకున్నారు. ఏనుమాముల మార్కెట్ ఏరియాలోని బాలాజీనగర్ కు చెందిన భూ బాధితులు లేబర్ కాలనీకి వెళ్లే సర్కిల్ సెంటర్ లో కొత్వాల్ ఏవీ రంగనాథ్ చిత్ర పటానికి క్షీరాభిషేకాలు చేసి, వరంగల్ పోలీస్ బాస్ చూపిన చొరవకు కృతజ్ఞతలు చాటుకున్నారు. ఏ అండదండ లేని నిరుపేదలకు చెందిన స్థలాలను ఏనుమాములకు చెందిన దండుపాళ్యం దండు ఆక్రమించుకొని, బాధితులను భయభ్రాంతులకు గురి చేయడమే కాక, భౌతిక దాడులకు తెగబడ్డారు. సరిగా తిని, తినక కూడబెట్టుకొన్న డబ్బులతో కొనుగోళ్లు చేసిన భూములను అన్యాక్రాంతం చేయడంతో బాధిత కుటుంబాలు వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ను ఆశ్రయించాల్సి వచ్చింది. రెక్కాడితే గాని డొక్కాడని నిర్భాగ్యుల భూములను కబ్జా చేసే ప్రయత్నంపై సీరియస్ గా స్పందించారు. ఈస్ట్ జోన్ డీసీపీ పుల్ల కరుణాకర్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ డాక్టర్ జితేందర్ రెడ్డి, మామూనూరు ఏసీపీ కృపాకర్, ఏనుమాముల సిఐ మహేందర్ ల నేతృత్వంలో ఎస్‌ఓటీ పద్ధతిలో సమగ్ర విచారణ చేపట్టారు. దండుపాళ్యం దండు దర్జా దందాల దారుణాలు వెలుగు చూశాయి. దాంతో వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగి దండుపాళ్యం దండు దూరాక్రమాలకు చెక్ పెట్టారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ చూపిన చొరవతో తమ భూములు తమకు దక్కడంతో ఆనందోత్సవాలతో సంబరాలు జరుపుకున్నారు. అందులో భాగంగా ముందుగా పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.వరంగల్ జిల్లా నర్సంపేటలో రైతు నాడెం వీరస్వామి, రాజ్యలక్ష్మి దంపతులు శుక్రవారం సీపీ ఫ్లెక్సీకి కొద్ది రోజుల క్రితం మొదటిసారి పాలతో అభిషేకం చేశారు. రైతు వీరస్వామి, రాజ్యలక్ష్మి దంపతులు మాట్లాడుతూ.. తమకు నర్సంపేట శివారులో రెండెకరాల భూమి ఉండగా, అందులో నుంచి ఇరవై గుంటల భూమిని ఏనుగుల తండాకు చెందిన ఎస్బీఐ ఉద్యోగి బానోతు అనిల్ నాయక్ భార్యకు, బానోతు సునీల్ నాయక్ కు 2018లో అమ్మినట్లు తెలిపారు. అప్పటి నుంచి ఎవరి హద్దుల్లో వాళ్లమే ఉంటున్నామన్నారు. అయితే కొద్ది కాలం నుంచి మరో పది గుంటల భూమిని అమ్మాలని అనిల్ నాయక్, సునీల్ నాయక్ తమను ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. తమకు జీవనోపాధిగా ఉన్న భూమిని అమ్మబోమని చెప్పగా, అప్పటి నుంచి తమను అనిల్ నాయక్, సునీల్ నాయక్ మరికొంత మందితో కలిసి బెదిరించడంతో పాటు, తమ పొలాన్ని ధ్వంసం చేశారని, హద్దు రాళ్లు తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు.

## పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి

**సూర్యాపేట**

శ్రీరామ నవమి పర్వదినం పురస్కరించుకుని సూర్యాపేటలోని బొడ్రాయి బజార్ శ్రీ వేదాంత భజన మందిరం లో జరుగుతున్న శ్రీరామ కళ్యాణ మహోత్సవంలో అందించిన మంత్రి జగదీశ్ రెడ్డి , సునీత దంపతులు పాల్గొన్నారు. తరువాత పట్టువస్త్రాలు , ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ పెఫుమల్లా అన్నపూర్ణ తదితరులు. పాల్గోన్నారు.

## సీఎం మంకుపట్టు వీడాలి

**విజయవాడ**

అమరావతి రాజధాని అంశంపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంకుపట్టు వీడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు.అమరావతి రాజధాని ఉద్యమం 1200 రోజులకు చేరుకుని, చరిత్రలో కనివిని ఎరుగని ఉద్యమమైంది. అమరావతినే రాజధానిగా అభివృద్ధిపరచాలని హైకోర్టు చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం లెక్కచేయకుండా సుప్రీంకోర్టు కెక్కింది. సుప్రీంకోర్టులో కూడా జగన్ సర్కారుకు అనుకూలంగా స్టే ఇవ్వలేదు. తాడేపల్లిలో ఇల్లు కట్టుకున్న ఏకైక నేతగా జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల్లో ప్రజల్ని మభ్యపెట్టారు. అధికారంలోకి రాగానే మాట మార్చి, మడం తిప్పి, మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నారు. ఉగాది తదుపరి విశాఖ నుండి పాలన సాగిస్తామన్న జగన్ కు ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖలో చుక్కెదురయింది. సీఎం జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా విజ్ఞత ప్రదర్శించి అమరావతినే రాజధానిగా కొనసాగిస్తున్నట్లు స్పష్టమైన ప్రకటన చేయాలని రామకృష్ణ అన్నారు..

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**ఏలూరు**




ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం తల్లాడ దేవరపల్లి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది.ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. రొకరి పరిస్థితి విషమంగా వుంది

## ఆర్థిక, వ్యక్తిగత కారణాలే కాల్పులకు మూలం

**కడప**



రాష్ట్రంలో సంచలం సృష్టించిన పులివెందులలో కాల్పుల ఘటనపై పోలీసులు మీడియా సమావేశం నిర్వహించారు. నిందితుడు భరత్ కుమార్ యాదవ్ పై 30 ఐపీసీ అయుధ చట్టం, బి 307,302, సెక్షన్ ల క్రింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. నిందితుడు వాడిన పిస్టల్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 3 రౌండ్లు కాల్పులు జరిపినట్టు పోలీసులు నిర్ధారించారు. దిలీప్ మృతి చెందగా మరోక వ్యక్తి బాషా చిత్తూరులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఇది కేవలం వ్యక్తిగత కారణాలు, ఆర్థిక లావాదేవీల విషయంలో జరిగిన హత్యయే అని పోలీసులు వెల్లడించారు.

## సీతారాంబాగ్ ఆలయం నుంచి శోభాయాత్ర

**హైదరాబాద్**

హైదరాబాద్ మంగళ్‌హట్‌లోని సీతారాంబాగ్ ఆలయం నుంచి శోభాయాత్ర ప్రారంభమైంది. ఈ యాత్ర రాత్రి 7 గంటలకు కోఠిలోని హనుమాన్ వ్యాయామశాలకు చేరుకోనుంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ సహా సీనియర్ పోలీసు అధికారులు ఊరేగింపును పర్యవేక్షిస్తున్నారు. సున్నితమైన ప్రదేశాలలో, పోలీసు పికెట్లను ఏర్పాటు చేశారు. ఊరేగింపు ప్రశాంతంగా జరిగేలా చూసేందుకు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నిఘా డ్రోన్ కెమెరాల సహాయంతో ఊరేగింపును పర్యవేక్షిస్తుంది. అదనంగా, మి సెల్ సోషల్ మీడియా బృందం, స్మాష్ బృందం శాంతియుత వాతావరణానికి భంగం కలగకుండా చూసేందుకు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లపై నిఘా ఉంచుతుంది.

## మల్లంపల్లిలో ఉద్రిక్తత

**నంద్యాల**

నంద్యాల జిల్లా డోన్ మండలం మల్లంపల్లిలో ఉద్రిక్తత నెలకొంది. శ్రీరాముడి ఆలయం వద్ద టీడీపీ, వైసీపీ వర్గీయులు మధ్య గొడవ జరిగింది. కర్రలతో పరస్పరం కొట్టుకున్నారు. అడ్డుకోబోయిన పోలీసులకు సైతం దెబ్బలు తగిలాయి. ఈ ఘర్షణలో పలువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో గ్రామంలో పోలీసులు భారీగా మోహరించారు. మరోసారి గొడవ జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు. ఇరువర్గాలపై కేసులు నమోదు చేశారు.

# వాడవాడలా శ్రీరామనవమి వేడుకలు

**వందల సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాలు**

**బద్వేలు**



బద్వేల్ నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో గురువారం శ్రీరామనవమి వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి వేడుకల్లో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు పలు శ్రీరామ ఆలయాల్లో ఈ వేడుకలు జరిగాయి సాంప్రదాయ బద్ధంగా వేడుకలు నిర్వహించారు పవిత్ర పర్వదినంగా భక్తులు శ్రీరామ నవమి పండుగను భావిస్తారు ప్రతి శ్రీరామ ఆలయ వద్ద ముందు రోజే పందిల్లు వేసి పండుగ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు శాశ్వతంగా సీతారామ లక్ష్మన్న ఆంజనేయస్వామి లకు పూజలు జరిపించారు చాలా ఆలయాల్లో సీతారామ కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి స్వామివారి కళ్యాణం లో భక్తులు కుటుంబాలతో సహా పాల్గొన్నారు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు పలు ఆలయాల వద్ద భక్తులకు అన్న ప్రసాదం చేశారు అలాగే సీతారాముల గ్రామోత్సవాలు కూడా ఘనంగా జరిగాయి శ్రీకృష్ణదేవరాయ నగర్ లో మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు శ్రీకృష్ణదేవరాయ నగర్ లో శ్రీరామనవమి వేడుకలను వైభవంగా నిర్వహించారు అనంతరం సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు రమేష్ శర్మ మంత్రోత్సవాల మధ్య శాస్త్రవేత్తంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు.కళ్యాణం మహోత్సవంలో :గాజుల నరసింహులు (బాబు) శ్రీదేవి గాజుల మధుసూదన్ వాణి ' గాజుల హరికృష్ణ సుజాత,గాజుల కుటుంబ సభ్యులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారినీ దర్శించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకు నేందుకు విచ్చేసిన భక్తులకు బసవి నారాయణమ్మ కుటుంబ సభ్యులు ప్రత్యేక అన్న ప్రసాదనీ కార్యక్రమాన్ని చేపట్టారు పలువురు భక్తులు స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించి ఏర్పాటుచేసిన ప్రత్యేక విందును స్వీకరించారు సాయంత్రం 4 గంటల నుండి స్వామివారి గ్రామోత్సవం వెంబడి రామదండు కార్యక్రమంతో గ ప్రారంభం కానునట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు×

# కార్యకర్తల సంక్షేమమే ధ్యేయం

## మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య

**కౌతాళం**




కార్యకర్తల సంక్షేమమే తమ ధ్యేయమని కార్యకర్తలకు అండగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని వాళ్ల క్షేమమే మాకు శ్రీరామరక్ష అని మాకు వెన్నంటూ ఉండే కార్యకర్తలు మాకు దేవుళ్ళతో సమానమని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉలిగయ్య పేర్కొన్నారు. గురువారంకౌతాళం బజాజ్ షోరూం లో నూతన బైకులను ప్రారంభించరు. శ్రీరామనవమి సందర్భంగా కౌతాళంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కోత్తింటి ముకన్న కు 25000, కురువ రమేష్ 20,000 చొప్పున ఇద్దరికీ వేల 45000 రూపాయలను నూతన బైకు కొనుగోలుకు మంత్రాలయం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చూడి ఉలిగయ్య ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే తమకు ధ్యేయమని ప్రతి ఒక్క కార్యకర్తకు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తామని... ఎవరు అధైర్య పడకండి 2024 లో వచ్చేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు.... ఈ కార్యక్రమంలో కౌతాళం సీనియర్ నాయకులు నీలకంఠ రెడ్డి, దేశాయి నరసింహా మూర్తి స్వామి, సేల్స్ ఎగ్జిక్యూటివ్ గొట్టయ్యా, కురువ శివకుమార్, కొత్తింటి ముకన్న కురువ రమేష్, సోమేశ్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చూడి రోహిత్, చూడి బసవరాజు , రౌడురు బుడుదొడ్డి, శ్రీరామ్, షేకు తదితరులు పాల్గొన్నారు..

# డేటా చోరీ వ్యవహారంలో కీలక పరిణామం

**హైదరాబాద్**

డేటా చోరీ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. గత వారం వెలుగు చూసిన డేటా చోరీ కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే.. ఒక్కరు కారు ఇద్దరు కాదు ఏకంగా 17 కోట్ల మందికి సంబంధించిన డేటా సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కింది. ఫోన్ నెంబర్, ఆధార్, ప్యాన్, మొబైల్ నెంబర్స్ సహా 18 రకాల వ్యక్తిగత సమాచారం సైబర్ నేరగాళ్లకు అందినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇందులో రక్షణ విభాగంలో పనిచేసే ఉద్యోగులు, ప్రభుత్వ సంస్థలు, ముఖ్యమైన సంస్థలకు చెందిన రహస్య సమాచారమంతా చోరికి గురైనట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. దేశ పౌరుల భద్రతకు సంబంధించిన సున్నితమైన వ్యవహారం కావడంతో ఈ విషయాన్ని కేంద్రం కూడా సీరియస్‌గా తీసుకుంది. ఇందులో ఉగ్రకోణం ఏమైనా ఉందా అనే కోణంలోనూ ఇప్పుడు దర్యాప్తు సాగనుంది. ఈ కేసులోకి ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా ప్రవేశించింది. సైబరాబాద్ పోలీసులు ఫైల్ చేసిన ఈఎఫ్ఐ ఆధారంగా ఇఆ ఇప్పుడు కేసు నమోదు చేసింది. అత్యంత కఠినమైన ఖఓఒం చట్టం కింద ఈ కేసును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నమోదు చేసింది. కేసు తీవ్రతను దృష్టిలో పెట్టుకొని డిఫెన్స్, నిఘా అధికారులు సైబరాబాద్ పోలీసులను కలిశారు. ఎలాంటి డేటా చోరి జరిగింది, ఎంత మేరకు అది బయటకు వెళ్లింది, ఎవరి చేతుల్లోకి ఈ సున్నితమైన సమాచారం చేరిందనే విషయాలను అధికారులు ఆరా తీస్తున్నారు. ఏడుగురిపై ఈడీ ఇప్పటికే కేసు నమోదు చేసింది. ఇందులో ఒక మహిళ కూడా ఉన్నారు.డేటాకు చోరికి పాల్పడే ముఠాను గత వారం సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముఠా డేటా అమ్మడమే కాదు డేటా సేకరణలోనూ నిమగ్నమైనట్టు పోలీసులు తెలిపారు. విద్యార్థుల డేటా బేస్, మహిళలు, ప్రభుత్వ ఉద్యోగులు, లోన్లు, ఇన్సూరెన్స్, క్రెడిట్, డెబిట్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వారి వివరాలన్నీ ఈ ముఠా అమ్మిందని పోలీసులు తెలిపారు. ఈ ముఠాలో కొందరు 10 రూపాయల నుంచి 40 రూపాయలకు కూడా సున్నితమైన సమాచారాన్ని అమ్మినట్టు పోలీసులు గుర్తించారు.బ్యాంక్ ఆఫ్ బరోడా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఔట్ సోర్సింగ్ కింద సేవలందిస్తున్న ఢిల్లీకి చెందిన ఐటీ కంపెనీల పాత్ర కూడా ఈ వ్యవహారంలో ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. డేటా చోరిలో బ్యాంకుల్లో కీలక స్థానాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పాత్ర కూడా ఉన్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు

# కేంద్ర, రాష్ట్ర పథకాల అవగాహన

**పెందుర్తి**

గ్రామీణ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రజలకు తెలియజేస్తున్నామని సంస్థ చైర్మన్ మట్టా ప్రసాద్ తెలియజేశారు. ఈ మేరకు గురువారం పెందుర్తి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు... మా సంస్థ ద్వారా ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ కిసాన్ కార్డ్ ఈ.అన్నదాత మరియు ఆయుష్మాన్ భారత్ మంత్రి జనా ఆరోగ్య యువజన డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ సంరక్షణ పథకం ఆయుష్మాన్ భారత్ పి.ఎం జే.ఏ.వై పథకాల ద్వారా లబ్ధిదారుల గృహాల వద్దకు వెళ్లి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి వారికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు డిస్ట్రిబ్యూటర్ చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఈ సంస్థ ద్వారా రాష్ట్రంలో సుమారు 9 జిల్లాల్లో 1438 మంది వాలంటరీ రిక్రూట్ చేసుకొని ప్రజలందరికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అందిస్తున్నామని తెలిపారు.. తమ సంస్థ పై కొంతమంది తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వెల్లడించారు ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులతో పాటు పలువు సమన్వయకర్తలు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యేలతో భేటీ కానున్న సీఎం

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగిసింది. బుధవారం ఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి రాత్రి కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిశారు. అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో జగన్ భేటీ అయ్యారు. నిర్మలా సీతారామన్‌ను గురువారం ఉదయం కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన రావాల్సిన నిధులు, బకాయిల విడుదలపై ఆర్థిక మంత్రితో చర్చించారు. దాదాపు 45 నిమిషాలపాటు వీరి భేటీ జరిగింది.ఉపాధి హామీ, పోలవరం నిధుల విడుదల గురించి కూడా నిర్మలా సీతారామన్‌తో ప్రస్తావించినట్టు తెలుస్తోంది. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్‌కు శ్రీనివాసుడి ఫొటో, స్వామి వారి ప్రసాదాన్ని జగన్ అందజేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం సాయంత్రం కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కూడా సీఎం జగన్ కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ఆయన ప్రస్తావించారు. ఇదిలా ఉంటే ఏప్రిల్ 3వ తేదీన సీఎం జగన్ ఎమ్మెల్యేలతో భేటీ కానున్నారు. ఢిల్లీ పర్యటనలో ఉండగానే సీఎం జగన్ మీటింగ్ కన్ఫామ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తర్వాత సమావేశం నిర్వహిస్తుండడం ఆసక్తికగా మారింది. ఏప్రిల్3వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేలు, కో ఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించనున్నారు. తాజా రాజకీయ పరిస్థితులు, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు అజెండాగా ఈ సమావేశాలు సాగనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలను కేడర్‌ను సన్నద్ధం చేసేలా సీఎం దిశానిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది.

## వైభవంగా రాములోరి వివాహ మహోత్సవ వేడుకలు

**నందికొట్కూర్**

నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూర్ గ్రామంలో మహోత్సవాలు ఘనంగా జరిగాయి. గురువారం నాడు బ్రాహ్మణ కొట్కూరు గ్రామంలోని శ్రీ సీతారాముల విగ్రహాలను దాతలు గోరంట్ల నరేంద్ర దంపతులు అందజేశారు. ఈ కళ్యాణోత్సవం ను తిలకించేందుకు, భక్తులు భారీగా తరలివచ్చారు. అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. అంతకుముందు సీతారాములవారికి ఆంజనేయ స్వామికి విశేష పూజలు కొనసాగించారు. అనంతరం కల్యాణోత్సవంలో ముందుగా లోక క్షేమాన్ని కాంక్షిస్తూ వేద పండితుడు. సంకల్పాన్ని పఠిస్తారు. కళ్యాణోత్సవం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతికి పూజలు చేసి సీతారామచంద్రమూర్తికి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.సీతమ్మ రాముడిని కోరలేదు విధే కలిపింది, రాముడు తనని అడవికి రమ్మని బతిమాల లేదు ఆమె అతని వెంట కదిలింది. కోరితేనో, బతిమాలితేనో మనతో ఉండేవారు బహుశా ఎప్పటికీ మనవాళ్లు కాలేరేమో.హక్కులకంటే బాధ్యత గొప్పదన్నది “రామ తత్వం”, కష్టంలో కలిసి నడవాలన్నది “సీత తత్వం”, కుటుంబ బాధ్యత పంచుకోవడం అన్నది “లక్ష్మణ తత్వం”, నమ్మిన వారి కోసం తెగించ మంటుంది “ఆంజనేయ తత్వం”.అందమైన జీవితం అనేది ఒక అద్భుతమైన ఊహ... ఎందుకంటే ఊహకందని అద్భుతమే జీవితం. మనకోసం ఎదురు చూసేవాళ్ళు “మన బలం”.. మనల్ని ఎదురు చూసేలా చేసే వాళ్ళు “మన బలహీనత మరియు భక్తులు సీతారాములకు తలంబ్రాలు వేసి స్వామివారిని దర్శించుకున్నారు. జైశ్రీరామ్ నినాదాలతో భక్తులు హోరెత్తించారు. అలాగే భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కళ్యాణ మహోత్సవం లో వేద పండితుడు జంధ్యాల సురేష్ శర్మ ,అభయ ఆంజనేయ స్వామి అర్చకుడు. ఎ.రామనారాయణ ,విశ్వం బజరంగ్ దళ్ సేవా సమితి కార్యకర్తలు, మరియు గ్రామ ప్రజలు పాల్గొని వివాహ మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

## మునిసిపల్ పన్నుల్లో రాయితీ పొందండి

**గూడూరు**

మున్సిపాలిటీకి చెల్లించవలసిన ఇంటి మరియు కొళాయి ఖాళీ స్థలముల పన్నులు ఈనెల 31వ తేదీలోగా చెల్లించి ప్రభుత్వం కల్పించిన వడ్డీ రాయితీని వినియోగించుకోవాలని గూడూరు మున్సిపల్ కమిషనర్ సాయినాథ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

గూడూరు పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కమిషనర్ సాయినాథ్ మాట్లాడుతూ ఇంటి మరియు కొళాయి ఖాళీ స్థలముల పన్నులు చాలా సంవత్సరాలుగా బకాయి ఉన్నవారికి ప్రభుత్వం ఈనెల 31వ తేదీలోగా పన్ను చెల్లిస్తే వడ్డీ రాయితీ కల్పించిందని ఇప్పటికే చాలామంది పన్నులు చెల్లించి వడ్డీ మాఫీని పొందారని తెలిపారు ఇంకా టాక్స్ లు చెల్లించవలసిన వారు 31వ తేదీ లోగా చెల్లించి వడ్డీ రాయితీని పొంది పట్టణాభివృద్ధి కీ సహకరించాలని కోరారు

## అనంతలో శోభాయాత్ర

**అనంతపురం**

అనంతపురంలో అత్యంత వైభవంగా శ్రీ రామనవమి శోభాయాత్ర ను గురువారం నిర్వహించారు. అదేవిధంగా వేలసంఖ్యలో భక్తులు బైక్ ర్యాలీ నీ నిర్వహించారు. ఇంత వరకు అనంతపురంలో నే కనీవినీ ఎరుగని రీతిలో బైక్ ర్యాలీ నీ నిర్వహించారని అనటంలో అతిశయోక్తి లేదు. టవర్ క్లాక్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు బైక్ లలో భక్తులు నిలబడ్డారు. అలాగే రతాలపై రాముడు సీత విగ్రలను ఊరేగించారు. ఈ ఊరేగింపు టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్, శ్రీకంటం మీదుగా హౌసింగ్ బోర్డు లోని 12 అడుగుల ఆంజనేయస్వామి దేవాలయం వరకు సాగింది.

## బిసిల హక్కుల సాధన కై ఛలో ఢిల్లీ ని విజయవంతం చేయండి

**కోరుట్ల,**

బిసి ల సమస్యల,హక్కుల సాధింపుకుఏప్రిల్ 4,5 తేదీలలో ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిసి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శికారి గోపి కృష్ణా అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి ల పట్ల కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా ఈ కార్యక్రమం తలపెట్టినట్లు ఆయన తెలిపారు. రాజ్యసభ సభ్యులు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణన్న పిలుపు మేరకు చట్ట సభల్లో బిసి లకి 50 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని, బిసి బిల్లు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టాలని, కేంద్రంలో బిసి లకి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ప్రధానమైన డిమాండ్లతో ఢిల్లీ లో కార్యక్రమం నిర్వహించినట్లు ఈకార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా బిసి లు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. పార్టీలకి అతీతంగా బిసి లు ఏకమై రాజ్యాంగ దిశగా హక్కులు సాధించుకునేందుకు నిరంతరం పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మన పెల్లి రాజేంద్ర ప్రసాద్ ,బిసి యువజన సంఘం నాయకులు తోగిటి లక్ష్మణ్ , ఇందూరి నరేష్ ,వెగ్యారపు అనిల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ బడులోనే నాణ్యమైన విద్య

**జగిత్యాల,**

శిక్షణ పొందిన ఉపాధ్యాయుల బోధనలో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని రామకృష్ణా పూర్ ఎం.పి.యు.పి. స్కూల్ విద్యాకమిటి చైర్మన్ గొర్రె తిరుపతి యాదవ్ అన్నారు. బుధవారం రాత్రి జరిగిన ఎం.పి.యు.పి. స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు నిరంతరం కృషిచేస్తోందన్నారు. అలాగే ప్రభుత్వ బడుల రూపురేఖలు సమూలంగా మార్చేందుకు మన ఊరు మన బడి కార్యక్రమం చేపట్టిందన్నారు. ఉపాధ్యాయ శిక్షణను పూర్తిచేసిన టీచర్లు కేవలం ప్రభుత్వ బడులోనే బోధిస్తారని ప్రజలందరూ తమ పిల్లలను ప్రభుత్వ బడులోనే చేర్పించి నాణ్యమైన విద్యను అందిపుచ్చుకోవాలని గొర్రె తిరుపతి యాదవ్ కోరారు. వార్షికోత్సవ వేడుకలో విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి దేవవ్వ, ఉప సర్పంచ్ పులి మనోహర్, ఎంపిటిసి మల్లారెడ్డి, విద్యాకమిటి సభ్యులు బాలయ్య ఆ పాఠశాల హెచ్.ఎం. కృష్ణంరాజు, రమేష్ తోపాటు పలువురు ఉపాధ్యాయులు, వార్డు మెంబర్లు, పోషకులు, విద్యార్థులు ఉన్నారు.

## మరోసారి విజృంభిస్తోన్న కరోనా

**న్యూ ఢిల్లీ**



దేశంలో కరోనా వైరస్ మరోసారి విజృంభిస్తోంది. రోజురోజుకూ కొత్త కేసుల్లో భారీ పెరుగుదల కనిపిస్తోంది. తాజాగా కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. 24 గంటల వ్యవధిలో కొత్త కేసులు మూడు వేలకు పైనే నమోదయ్యాయి. గురువారం ఉదయం వరకు 1,10,522 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు చేయగా.. 3,016 పాజిటివ్ కేసులు బయటపడ్డాయి .దాదాపు ఆరు నెలల తర్వాత ఈ స్థాయిలో కొత్త కేసులు నమోదు కావడం ఇదే మొదటి సారి. గతేడాది అక్టోబర్ 2వ తేదీన 3,375 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. తాజా కేసులతో మొత్తం కరోనా బారిన పడిన వారి సంఖ్య 4,47,12,692కి చేరింది. కాగా నిన్నటితో పోలిస్తే (నిన్న 2151 కేసులు) కొత్త కేసుల్లో 40 శాతం పెరుగుదల కనిపిస్తోంది. ఇక దేశంలో రోజూవారీ కొవిడ్ ఇన్ఫెక్షన్‌లో 50 శాతం పెరుగుదల కనిపిస్తోంది.ప్రస్తుతం దేశంలో 13,509 కేసులు యాక్టివ్ (ంఇబితిలవ అజీబవబ)గా ఉన్నాయి. మహమ్మారి కారణంగా ఇప్పటి వరకు 4,41,68,321 మంది కోలుకున్నారు. బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు 24 గంటల వ్యవధిలో 14 మంది మృతి చెందారు. మహారాష్ట్రలో ముగ్గురు, ఢిల్లీలో ఇద్దరు, హిమాచల్ ప్రదేశ్‌లో ఒకరు, కేరళలో ఎనిమిది మంది చనిపోయారు. దీంతో దేశంలో మొత్తం మరణాల సంఖ్య 5,30,862గా నమోదైంది.ఇక ఇప్పటివరకు నమోదైన మొత్తం పాజిటివ్ కేసుల్లో 0.03 శాతం యాక్టివ్‌గా ఉన్నాయని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. రికవరీ రేటు 98.78 శాతంగా, మరణాలు 1.19 శాతంగా ఉన్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 220.65 (220,65,92,481) కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశామని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది.

## మద్యం బంద్ జయప్రదం చేయండి

**అల్లూరి సీతారామరాజు**

బోయ వాల్మీకి బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడాన్ని నిరసిస్తూ ఈనెల 31న మన్యం బంద్ కు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గిరిజనులు,ప్రజలు ఏకమై తరలిరావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు సివేరి దొన్ను దొర పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో ఉన్నత స్థాయిలో అభివృద్ధి చెంది వున్న బోయ వాల్మీకి బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీర్మానం చేయడంపై అసెంబ్లీలో ఉన్న గిరిజన ఎమ్మెల్యేలు ఎందుకు నోరు విప్పలేదని ప్రశ్నించారు గిరిజనుల ఓట్లతో గెలిచి గిరిజనులకు పటిష్టంగా ఉన్న చట్టాలను హక్కులను కాల రాస్తూ ఉంటే ప్రేక్షక పాత్ర ఎలా పోషించారని ధ్వజమెత్తారు కేవలం పదవుల కోసమే పని చేస్తారా ప్రజల పక్షాన పోరాటం చేయలేరా అని మండిపడ్డారు. ఉపాధి, ఉద్యోగ ,విద్య, రాజకీయ,ఆర్థిక ,రంగాలలో గిరిజనులు వెనుకబడి ఉన్నారని ఇప్పటికీ అణచివేతకు గురవుతున్నారని పేర్కొన్నారు ఓట్ల రాజకీయం కోసం పాలకులు మన హక్కుల్ని మన చట్టాల్ని హరించి వేస్తుంటే వాళ్ళ కుట్రల్ని ప్రతి ఒక్క గిరిజనులు తిప్పి కొట్టాలన్నారు మన చట్టాలు, హక్కుల జోలికొస్తే ఖబడ్దార్ అంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు గిరిజన ప్రజలు, ఉద్యోగ ,విద్యార్థి,సంఘాలు అఖిలపక్షం నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంపూర్ణ మద్దతు తెలిపి బంద్ ను విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీ కోదండరామాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**తిరుపతి**

శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో గురువారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఉదయం మూలవర్లకు అభిషేకం చేశారు. ఉదయం 8 నుండి 9 గంటల వరకు ఊంజల్ మండపంలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామివారి మఠం నుండి అర్చకులు నూతన వస్త్రాలను తీసుకొని విమానప్రదక్షిణగా వచ్చి స్వామివారి మూలవర్లకు, ఉత్సవర్లకు సమర్పించారు.

## వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

**బద్వేలు**

బద్వేలు నియోజకవర్గం అట్లూరు మండలంలోని ... కలవాండ్ల పల్లెలో శ్రీరామనవమి పురస్కరించుకుని గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో యాదవ సంఘం నియోజకవర్గ మాజీ అధ్యక్షులు వైసిపి సీనియర్ నాయకులు రామనబోయిన శ్రీనివాసులు యాదవ్ శ్రీమతి గంగమ్మ కుటుంబ సభ్యులు స్వామివారి కల్యాణం మహోత్సవంలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు అనంతరం పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకుని కయాకర్పురం సమర్పించుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు గ్రామ ప్రజలు ఎటువంటి ఆటంకాలు లేకుండా అనంతరం ప్రత్యేక అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు

## పాత బస్తీలో రంగుల శోభాయాత్ర

**హైదరాబాద్**

కరోనా మహమ్మారి కారణంగా,రెండేళ్ల విరామం తర్వాత, గురువారం శ్రీరామ నవమి సందర్భంగా బిజెపి నాయకుడు బంటి తివారీ ఆధ్వర్యంలో పాత నగర వీధుల్లో రంగురంగుల శోభా యాత్రను వందలాది మంది రామభక్తులు, చిన్నారుల నుండి. వృద్ధులకు, ఉత్సాహంగా పాల్గొన్నారు.

యాత్ర సాయంత్రం 4 గంటలకు వీర్ హనుమాన్ దేవాలయం, చార్మహల్ నుండి ప్రారంభమైంది. పిల్లలు, యువకులు మరియు వృద్ధులతో సహా అన్ని వయస్సుల ప్రజలు 'తీన్మార్' బ్యాండ్ మరియు డీజే 'రామ్జీ కి నిక్లీ సవారీ' వంటి పాటలను ప్లే చేస్తూ నృత్యం చేస్తూ కనిపించారు. బనాయేంగే మందిర్'. లాంటి పాటలు అందరిని ఉత్సాహ పరిచాయి, ఈ శోభ యాత్ర చార్మహల్, పురానాపూల్, హుస్సేనియాలం, కబూతర్ఖానా తదితర ప్రాంతాల గుండా వెళ్ళింది యువత 'జై శ్రీరాం', భారత్ మాతా కీ జై, 'వందేమాతరం' నినాదాలు చేయడం కనిపించింది.

## రహదారిపై ప్రమాదం

**జగిత్యాల**

మేడిపల్లి మండల శివారులో ఎల్లమ్మ గుడి జాతీయ రహదారిపై మార్బుల్ లోడు తో వెళ్తున్న టిప్పర్ ప్రమాదానికి గురైంది.గురువారం తెల్లవారు జామున జగిత్యాల నుండి నిజామాబాద్ వైపు వస్తున్న క్రమంలో టిప్పర్ అదుపు తప్పి చెట్టును డీ కొట్టగా, ఈ ప్రమాదంలో క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందాడు. డ్రైవర్ లారీ క్యాబిన్ లో ఇరుక్కుని పోయి నరకయాతన అనుభవించాడు..విషయం తెలుసుకున్న మేడిపెల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పోలీసులు సహాయక చర్యలు చేపట్టి తీవ్రంగా గాయపడిన డ్రైవర్ ను ఆసుపత్రికి తరలించారు.కాగా ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వివాహిత ఆత్మహత్య

**కుప్పం**



చిత్తూరు జిల్లా గుడుపల్లి మండల కేందరంలో విషాదం నెలకొంది. కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు మంజులకు, వెంకటేష్ కు నాలుగు సంవత్సరాల ముందు వివాహమైంది. వారి ద్దరికి కుటుంబ కలహాలు ఎదురయ్యాయి. దాంతో తో మంజుల ఆత్మహత్య చేసుకుంది. మంజుల మృతి చెందడంతో బంధువులు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ధర్నాకు దిగారు. మంజులను వెంకటేష్ కుటుంబ సభ్యులే హతమార్చినట్లు మంజుల బంధువులు ఆరోపిస్తున్నారు. మంజుల మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు..

## విద్యార్థి ఆత్మహత్య

**భూపాలపల్లి**

ప్రస్తుత కాలంలో పిల్లల పెంపకం విషయంలో తల్లిదండ్రులు ఎన్నో జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. వారి సరదాల కోసం అంటూ వారిని ఇష్టానుసారంగా పెంచడం వల్ల భవిష్యత్తులో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. ఇలా పిల్లలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చి అనంతరం కొన్ని సందర్భాలలో వారిపై ఆగ్రహం వ్యక్తం చేసినప్పుడు పిల్లలు దానిని భరించలేక కఠినమైన నిర్ణయాలు తీసుకొని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే భూపాలపల్లి జిల్లా కాటారంలో చోటుచేసుకుంది.సెల్ ఫోన్, కేబుల్ టీవీ రీచార్జ్ చేయించమని అడిగినందుకు తల్లి మందలించడంతో 12 ఏళ్ల బాలుడు ఆత్మహత్య చేసుకున్నాడు. 9వ తరగతి చదువుతున్న తరుణ్.. రీఛార్జ్ కోసం తల్లి యశోదను డబ్బులు అడిగాడు. చదువుకునే వాడికి అవన్నీ ఎందుకు అని ఆమె మందలించింది. దీంతో మనస్థాపానికి గురైన తరుణ్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. దీంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

## శ్రీరామనవమి వేడుకల్లో అపశృతి

### వేణుగోపాల స్వామి ఆలయంలో అగ్నిప్రమాదం

**తణుకు**

శ్రీరామనవమి వేడుకల్లో అపశృతి చోటుచేసుకుంది. పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం దువ్వ గ్రామంలో వేణుగోపాల స్వామి ఆలయం ప్రాంగణంలో గురువారం శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలు పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రమాదవశాత్తు చలువ పందిళ్లు మంటకు ఆహుతయ్యాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లుగా భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మండలం దువ్వ గ్రామంలో వేణుగోపాల స్వామి ఆలయం ప్రాంగణంలో గురువారం శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రమాదవశాత్తు పందిళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లుగా భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. అగ్ని మపక సిబ్బంది మంటలు అదుపుచేశారు. గ్రామంలో వేణుగోపాల స్వామి వారి మహోత్సవాలు పురస్కరించుకుని గత నెలలో ఆలయంలో తాటాకు పందిరి వేశారు. శ్రీరామనవమి సందర్భంగా స్వామివారి ఎదురు సన్నాహం చేపట్టిన సందర్భంలో తారాజువ్వలు వేశారని అవి పందిరిపై పడటం వల్ల మంటలు చెలరేగి ఉంటాయని గ్రామస్తులు భావిస్తున్నారు. మంటలు భారీగా ఎగసి పడటంతో ఆలయ ప్రాంగణం పొగతో కప్పేసింది. స్థానికులు సకాలంలో చేరుకొని చాలా వరకు మంటలు అదుపు చేశారు. శ్రీరామనవమి రోజు ఇటువంటి ఆపశృతి పట్ల గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## రాజాసింగ్‌పై ముంబైలో కేసు

**ముంబై**

జేపీ బహిష్కృత ఎమ్మెల్యే రాజాసింగ్‌పై ముంబైలో కేసు నమోదయ్యింది. జనవరి 29న జరిగిన సభలో విద్వేషపూరిత ప్రసంగాలు చేసినట్టు రాజాసింగ్‌పై ఎఫ్ఐఆర్ నమోదయ్యింది. ఐపీసీ సెక్షన్ 153 1(ఏ ) కింద రాజాసింగ్‌పై కేసు నమోదు చేశారు పోలీసులు. హిందూ సంఘాల సమావేశంలో రాజాసింగ్ ఓ వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదు రావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదే వ్యవహారంపై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. మహారాష్ట్ర ప్రభుత్వ తీరును సుప్రీంకోర్టు తప్పుపట్టింది. విద్వేషపూరిత ప్రసంగాలకు అడ్డుకట్ట వేయడంలో ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషించిందని వ్యాఖ్యానించింది. ఇది జరిగిన మరుసటి రోజే ముంబైలో రాజాసింగ్‌పై కేసు నమోదయ్యింది. కాగా ముంబైలో తనపై నమోదైన కేసుపై స్పందించారు రాజాసింగ్. ముంబై సభలో తాను లవ్‌జిహాద్, గోహత్యలపై మాట్లాడినట్టు చెప్పారు. మహారాష్ట్రలో కరుడుగట్టిన హిందుత్వవాది సీఎంగా ఉన్నారని , ఈ విషయంపై తాను ఆయనతో మాట్లాడతానని తెలిపారు.మరోవైపు శ్రీరామనవమి వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లో జరిగే శ్రీరామ శోభాయాత్రలో పాల్గొంటున్నారు రాజాసింగ్. అయితే ఈ వేడుకలకు ముందు ఆయన ఓ లేఖను ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. శ్రీరామనవమి సందర్భంగా తనను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారని ఆయన ఆరోపించారు. మార్చి 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ, హైదరాబాద్‌లోని బిజెపి కార్యాలయం, శ్రీరామ శోభాయాత్రపై బాంబులు విసిరేందుకు ఓ ఉగ్రవాది ప్లాన్ చేశాడంటూ హైదరాబాద్ పాతబస్తీకి చెందిన వ్యక్తి సీపీకి రాసిన లేఖను రాజాసింగ్ షేర్ చేశారు. శ్రీరామ శోభాయాత్రలో లక్షలాది మంది భక్తులు పాల్గొంటున్నందున తమకు సమాచారం ఇవ్వాలని ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## విమానంలో వికృత చేష్టలు..

**గువహాటి**

ఛీ ఛీ..మళ్లీ విమానంలో వికృత చేష్టలు.. తాగిన మత్తులో వాంతులు,మలమూత్రవిసర్జన చేసుకున్న ప్రయాణికుడు.ఇటీవల న్యూయార్క్ నుంచి ఢిల్లీకి వస్తున్న విమానంలో ఒక వృద్ధురాలిపై ఓ ప్రయాణికుడు మూత్రవిసర్జన చేయడం దేశవ్యాప్తంగా దుమారం రేపింది. ఆ తర్వాత కూడా మరికొన్ని వికృత చేష్టలు విమానంలో చోటుచేసుకున్నాయి. ఇప్పుడు తాజాగా అలాంటి ఘటనే మరొకటి వెలుగులోకి వచ్చింది. మార్చి 26న గువహాటి నుంచి ఢిల్లీకి వెళ్తున్న విమానంలో జరిగింది.ఓ ప్రయాణికుడు తాగిన మత్తులో ప్రయాణికులు కూర్చున్న ఫ్లోర్ లోనే మూత్రవిసర్జన, వాంతి చేసుకున్నాడు. అలాగే టాయిలెట్ చుట్టు మలవిసర్జన కూడా చేశాడు. ఆ ప్రయాణికుడు తాగిన మత్తులో టాయిలెట్ నుంచి తనకు తానే బయటికి వచ్చి.. ఈ తతంగం అంతా చేసినట్లు అందులో ఉన్న ప్రయాణికులు తెలిపారు.ఆ తర్వాత విమానంలోని ఉన్న మహిళా సిబ్బంది వాటన్నింటినీ శుభ్రం చేశారు. అయితే ఈ సంఘటనను ఆ విమానంలో ప్రయాణించిన భాస్కర్ దేవ్ కొన్వర్ అనే ప్రయాణికుడు ట్విట్టర్ లో పోస్టు చేయగా అది వైరల్ అయ్యింది. నెటిజన్లు రకరకాలుగా తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది విమానంలో లిక్కర్ ను బ్యాన్ చేయాలని? ప్రయాణికులకు బ్రీత్ అనలైసర్ టెస్టు చేయాలని కోరుతున్నారు. మరికొందరు ఆ విమానంలో వాటిన్నంటిని శుభ్రం చేసిన మహిళా సిబ్బందిపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

## కన్నుల పండుగలా సీతారాముల కళ్యాణం

**తుగ్గలి**

శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రమైన తుగ్గలిలోని సీతారాముల దేవాలయం నందు గురువారం రోజున కన్నుల పండుగలా సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.ముందుగా గురువారం రోజున ఉదయం తుగ్గలి ప్రతాప రెడ్డి నివాసం నుండి కలశాన్ని తీసుకువచ్చి సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తుగ్గలి నాగేంద్ర దంపతుల ఆధ్వర్యంలో పంచభూతాల సాక్షిగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు నిర్వహించారు.కళ్యాణ అనంతరం భక్తులు సీతారాములను దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం సాయంకాలం అశేష జన వాహిని మధ్యన సీతారాముల రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తుగ్గలి ఎస్సై మల్లికార్జున తమ సిబ్బందితో కలిసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవంలో టీడీపీ నాయకులు

**కౌతాళం**

శ్రీరామనవమి వేడుకలో భాగంగ మండల పరిధిలో రాజనగర్ లో క్యాంపు లో శ్రీ సీతా రాముల వారి కళ్యాణ మహోత్సవము నందు పాల్గొని రాష్ట్ర ప్రజలు, దేశ ప్రజలు సుఖశాంతులతో ఆయుష్షు ఆరోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ మంత్రాలయం నియోజక వర్గ ప్రజలకు శ్రీరామ నవమి శుభాకంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలు ముఖ్య అతిథులుగా మంత్రాలయం తెదేపా సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య మరియు ముత్తు రెడ్డి హాజరయ్యారు. ఈ కళ్యాణ మహోత్సవనికి నీలకంఠ రెడ్డి, రాజు,యంకోబా, ముకన్న అన్న, లక్కే గోవిందు, కురువా క్రిష్ణా సోమేశ్, రమేష్, శివకుమర్, షేక్, రోహిత్ చూడి, బసవరాజు మరియు తెలుగు యువత పాల్గొన్నారు.

ప్రజా తపన
prajathapana.com

# 'పొన్నియిన్ సెల్వన్ 2' ట్రైలర్ విడుదల



ఇండియన్ ఏస్ డైరెక్టర్ మణిరత్నం దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థలు లైకా ప్రొడక్షన్స్, మద్రాస్ టాకీస్ బ్యానర్స్‌పై సుభాస్కరన్, మణిరత్నం నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ 'పొన్నియిన్ సెల్వన్ 2'. గత ఏడాది విడుదలైన ప్రేక్షకులతో పాటు విమర్శకుల ప్రశంసలు అందుకుని.. బ్లాక్ బస్టర్ టాక్‌తో బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్స్ రాబట్టిన పొన్నియిన్ సెల్వన్ 1 చిత్రానికి ఇది కొనసాగింపు. చోళుల గురించి తెలియజేసే సినిమా ఇది. అత్యద్భుతమైన విజువల్స్‌తో లార్జర్ దేన్ లైఫ్ మూవీగా దీన్ని మణిరత్నం సిల్వర్ స్క్రీన్‌పై ఆవిష్కరిస్తున్నారు.

భారీ తారాగణంతో రూపొందిన పొన్నియిన్ సెల్వన్ 1 దాని కొనసాగింపు పీఎస్ 2 పై క్యూరియాసిటీని పెంచుతూ ముగిసిన సంగతి తెలిసిందే. దీంతో ఆడియెన్స్ పొన్నియిన్ సెల్వన్ 2 ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఆసక్తిగా ఎదురు చూడసాగారు. ఏప్రిల్ 28న వరల్డ్ వైడ్‌గా పాన్ ఇండియా మూవీగా తెలుగు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో 'పొన్నియిన్ సెల్వన్ 2' విడుదలవుతుంది. దీనిపై హై ఎక్స్‌పెక్టేషన్స్ నెలకొన్నాయి. ఈ అంచనాలను మరింత పెంచేలా పొన్నియిన్ సెల్వన్ 2 ట్రైలర్‌ను మార్చి 29న చిత్ర యూనిట్ విడుదల చేసింది. సొన్నియిన్ సెల్వన్ 2లో ఐశ్వర్యా రాయ్ బచ్చన్, చియాన్ విక్రమ్, జయం రవి, కార్తి, త్రిష కృష్ణన్ ప్రధాన పాత్రధారులుగా నటించిన ఈ చిత్రంలో శరత్ కుమార్, ప్రభు, లాల్, కిషోర్, అశ్విన్ కాకమాను, ఐశ్వర్య లక్ష్మి ఇతర పాత్రల్లో నటించారు. చెన్నైలో పొన్నియిన్ సెల్వన్ ట్రైలర్‌తో పాటు ఆడియో లాంచ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సినిమాల నటించిన నటీనటులతో పాటు ఇతర సెలబ్రిటీలు ఈవెంట్‌లో పార్టిసిపేట్ చేశారు. భారీ సంఖ్యలో అభిమానులు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ ట్రైలర్‌తో పీఎస్ 2పై ఉన్న మరింతగా పెరిగాయి. ఆస్కార్ విన్నర్ ఎ.ఆర్.రెహమాన్ సంగీతాన్ని అందించిన ఈ సినిమాను ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేస్తున్నారు.

# దూసుకొస్తున్న 'రామబాణం'



'లక్ష్యం', 'లౌక్యం' వంటి సూపర్ హిట్ సినిమాల తరువాత మాచో స్టార్ గోపీచంద్, టాలెంటెడ్ డైరెక్టర్ శ్రీవాస్ కాంబినేషన్ లో రూపొందుతోన్న హ్యాట్రిక్ ఫిల్మ్ 'రామబాణం'. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల భారీస్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో గోపీచంద్ సరసన నాయికగా డింపుల్ హయతి నటిస్తుండగా, జగపతి బాబు, కుష్బూ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నారు.

హిట్ కాంబినేషన్ లో వస్తున్న సినిమా కావడంతో 'రామబాణం'పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. ఇక నేడు శ్రీరామ నవమి కావడంతో పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ ఓ ప్రత్యేక పోస్టర్ ను వదిలారు. పండుగ వాతావరణాన్ని ప్రతిభింభించేలా గుడి ఆవరణంలో పంచె కట్టు, నుదుటన బొట్టుతో గోపీచంద్, జగపతి బాబు ఒకరి చేయి ఒకరు పట్టుకొని నడిచొస్తున్న పోస్టర్ తెలుగుదనం ఉట్టిపడేలా ఎంతో అందంగా ఉంది. శ్రీరామ నవమి సందర్భంగా పోస్టర్ తో పాటు ప్రత్యేక వీడియోను కూడా విడుదల చేశారు 'రామబాణం' మూవీ టీమ్. "ఆ రాముడుకి లక్ష్మణుడు, హనుమంతుడు అని ఇద్దరు ఉంటారు. ఆ ఇద్దరినీ కలిపితే నేను" అనే బలమైన మాటతో రూపొందించిన వీడియో ఆకట్టుకుం టోంది. ప్రజా నాయకుడిగా జగపతి బాబు కనిపిస్తుండగా.. ఆయనకు అండగా నిలుస్తూ, ఆయన కోసం ఎంత దూరమైనా వెళ్ళే మిస్సైల్ లా గోపీచంద్ కనిపిస్తున్నారు. వీడియోలో గోపీచంద్ మేకోవర్, యాక్షన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గోపీచంద్ స్క్రీన్ ప్రజెన్స్, శ్రీవాస్ టేకింగ్, మిక్కీ జే మేయర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కట్టిపడేశాయి. క్లాస్, మాస్ అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా దర్శకుడు శ్రీవాస్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారని వీడియోని బట్టి అర్థమవుతోంది. విక్కీ అనే పవర్ ఫుల్ పాత్రలో గోపీచంద్ సరికొత్తగా కనిపించనున్న ఈ రామబాణం చిత్రం త్వరలోనే థియేటర్లలో ప్రేక్షకులను అలరించడానికి దూసుకొస్తోంది.

లక్ష్యం, లౌక్యం సినిమాలను మించేలా ఉండాలని శ్రీవాస్ ప్రత్యేక శ్రద్ధతో ఈ చిత్రాన్ని తీర్చి దిద్దుతున్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్ తో పాటు సామాజిక సందేశం కూడా మిళితమైన బలమైన కథాంశం ఉన్న చిత్రమిది. గోపీచంద్ 30వ చిత్రం గా వస్తున్న ఈ సినిమాని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేతలు టి.జి. విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల ఖర్చుకి వెనకాడకుండా ప్రముఖ నటీనటులు, ఉత్తమ సాంకేతిక నిపుణులతో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి కథని భూపతి రాజా అందించగా, ఛాయాగ్రహకుడుగా వెట్రి పళని స్వామి వ్యవహరిస్తున్నారు. చిత్రంలోని ఇతర ముఖ్య పాత్రల్లో సచిన్ ఖేడ్ ఖర్, నాజర్, ఆలీ, రాజా రవీంద్ర, వెన్నెల కిషోర్, సప్తగిరి, కాశీ విశ్వనాథ్, సత్య, గెటప్ శ్రీను, సమీర్, తరుణ్ అరోరా తదితరులు నటిస్తున్నారు.


# ఆదిపురుష్ కొత్త పోస్టర్



ఇండియాస్ టాప్ స్టార్ ప్రభాస్, కృతిసనన్ జంటగా నటించిన సినిమా ఆదిపురుష్. ఓమ్ రౌత్ డైరెక్షన్ లో రామాయణ ఇతిహాస నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రంలో సైఫ్ అలీఖాన్ రావణుడు పాత్రలో, హనుమంతుడి పాత్రలో సన్నీ సింగ్ నటిస్తున్నారు. శ్రీ రామనవమి సందర్భంగా ఈ చిత్రం నుంచి కొత్త పోస్టర్ విడుదల చేసింది మూవీ టీమ్. ఈ పోస్టర్‌లో రాఘవ్‌గా ప్రభాస్, జానకిగా కృతి సనన్, శేష్‌గా సన్నీ సింగ్, భజరంగ్‌గా దేవదత్తా నాగే వారికి వంగి వంగి వంగి నమస్కరిస్తున్నట్లు ఉంది. శ్రీ రామ ధర్మాన్ని మరోసారి చాటిచెప్పేలా ఈ చిత్రాన్ని రూపొందించారు. అందుకు తగ్గట్టుగానే శ్రీ రాముడి నైజాలైన ధర్మం, ధైర్యం, త్యాగం వంటి అంశాలు పోస్టర్ లో ప్రతిబింబించేలా రూపొందించారు.

శ్రీ రామనవమి అంటే శ్రీరాముని జన్మదిన, వివాహ మహోత్సవం. ఆయన మంచితనానికి ప్రారంభంగా ఈ రోజును నిర్వహించుకుంటారు. అందుకే అధర్మాన్ని ఓడించి, ధర్మ స్థాపన చేసిన రాముడుగా ప్రభాస్ లుక్ ను డిజైన్ చేశారు. ఇక రీసెంట్ గానే వైష్ణోదేవి ఆలయంలో ఆశీస్సులు అందుకుని మూవీ ప్రమోషన్స్ ను ఈ శ్రీ రామనవమి నుంచి ప్రారంభిస్తాం అని చెప్పింది మూవీ టీమ్. అందుకు తగ్గట్టుగానే ఈ పోస్టర్ తో అభిమానుల్లో ఆనందాన్ని నింపారు. త్వరలోనే మరింత అగ్రెసివ్ గా ప్రమోషన్స్ స్టార్ట్ కాబోతున్నాయి.

ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఆదిపురుష్ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్‌కు చెందిన వంశీ, ప్రమోద్‌లతో కలిసి టీ-సిరీస్, భూషణ్ కుమార్ ఠ క్రిషన్ కుమార్, ఓం రౌత్, ప్రసాద్ సుతార్, రెట్రోఫైల్స్ రాజేష్ నాయర్ నిర్మించారు. అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్ తో రూపొందిన ఆదిపురుష్ 16 జూన్ 2023న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.




Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950